శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్నకథలు

తల్లి ప్రాణం

"చెప్పినమాట విను" అన్నాడు రామబ్రహ్మం.

బుజ్జగించి లోపుచేసుకుందా మని అతని ప్రయత్నం; కాని, పురుషుని అహంకారమూ, యజమాని అధికారమూ స్ఫుటంగానే ధ్వనించా యామెకి, ఆమాటలలో.

"నేను విననండీ" అంది భద్రమ్మ తలతాటించుకుంటూ.

ఇంకా వూరుకుంటె విషమిస్తుం దని తోచినప్పుడు స్త్రీలు కనపరిచే పట్టుదలా ప్రతిఘటనా స్పష్టంగానే వున్నా యామాటలో.

వాటికి మెరుగు పూద్దా మని ప్రయత్నించనే లేదామె.

పైపెచ్చు, నిర్లక్ష్య భావమూ కనపరిచింది, నిర్మొగమాటంగా.

ఇదివరలో రెండుమూడు మాట్లీ ప్రస్తావన రాకపోలేదు; కాని, తెలివిగా మాట్ల తప్పించేస్తూ వచ్చిం దామె.

అయినా అత నూరుకోకపోడం చూసి యెవరో అతణ్ణి రెచ్చగొడుతున్నా రని గుర్తించుకుంది.

కనక, యెప్పటి కయినా యిది తప్పనిదే, తనకి.

అంచేత, దీని అంతు చూడా లని నిశ్చయించుకుంది.

ఈనిశ్చయంతో యిలా యెదురుకుంది, చివరికి.

ఇందులో పెంకితనం కనపడకపోలే దతనికి.

అయినా, వెనక్కి తగ్గలే దతను.

ఇందులో తనకూ బాధ్యత వుందని ఆమెకి తెలియబరచా లన్న వుద్దేశంతో అందుకున్నాడు, మెల్లిగా

“అలా కాదు, కొంచెం నిదానించు, దీనివల్ల యేమీ లాభం లే దని నీకే తెలుస్తుంది.”

“చదువుకుంటే లాభం లేదని మీరు కనక అనగలిగారు, వూరుకోం డీపాటికి.”

“శిరోమణి పరీక్ష యిచ్చిన మొగరాజులకె దిక్కూ-దివా ణమూ లేకుండా వున్న దినా లివి. అమ్మాయి విద్వా నయితే—”

“అయితే, అంటూ సందేహం కూడానా?”

“లేదు, అవుతుందే అను, నీమాట యెందు క్కా దనాలి? అయితే, అది వుద్యోగం చేస్తుందా వూళ్లేలుతుందా?”

“చెయ్యకపోడానికీ యేలకపోడానికీ తెలివితక్కువదా, చేత కానిదా చిట్టితల్లి?”

“అది కాదు నేను చెప్పేది—”

“మరేమి టండీ?”

“..................”

“కాక,—ఉద్యోగం కోసమేనా చదువు?”

“చెప్పే దేమిటో—”

“ఉద్యోగం చేయిద్దా మనే చదువుచెప్పించారు మీ నాయనా, మానాయనా మీకు. ఏం చెయ్యగలిగారు, మీరు?”

“..................”

“మీరే కాదు, బి.యేలూ ఎం.ఏలూ కూడా లక్షమంది మొగపిల్లలు దేవుళ్ళాడుతున్నారు, వుద్యోగాలు దొరక్క. మరి, చదువులు మానుకున్నారా వారిని చూసి తరవాతి వాళ్లు?”

"దాని కవసరం యేమి టని అడుగుతున్నాను నేను, తెలుసా ?"

"అంటే ?"

"అది తప్పు, మన కిప్పటి కింకెవరూ లేరుగదా, వున్న దందా సుఖంగా అనుభవించక నౌఖరీ కర్మం యేమిటీ అమ్మాయికీ ?"

"అధీనం తప్పితే అత్తవారు విదిపికొట్టే మనోవర్తి డబ్బు లకు తప్ప, ఎంత వుండినా పుట్టింటివారి ఆస్తిలో అధికారం యేదీ ఆడపిల్లకీ ?"

"..................."

"పోనీ, అనుభవించడానికే పెట్టిపుట్టిందా నాచిట్టితల్లి ?"

ఇలాంటి మర్మాఘాతం సంభవిస్తుం దనుకోలే దతను.

నోరు నొక్కేసిన ట్టయిపోయింది, దీంతో.

"చేతులారా దాని గొంతుకు పిసికేశారు గాని, కాస్త అయినా తరువాయి అట్టేపెట్టారా మీరు మీఅమ్మాను ?" అంటూ ఆమే అందుకుంది, చూసిచూసి.

"..................."

"మొగుడు చస్తే చచ్చాడు, చదువనీ పుస్తకా లనీ పత్రిక లనీ సభలనీ — ఆసందట్లో పడయినా కాలం వెళ్ళబుచ్చు కోడానికి—"

"కాలమే వెళ్ళబుచ్చుకోవా లంటె, అందుకు లక్షమార్గాలు."

"వాటిలో యిదొకటి, తెలుసా ?"

గభీ మని మాట తోచకపోడమే మంచి దయిం దతనిక

ఈవ్యధానంలో కొత్తదారి కనపడింది.

"మాటకి మాట అనెయ్యడమే గొప్ప అనుకోకు. దాని

కోసం డబ్బుఖర్చుపెట్టడం యిష్టం లేక నే నిలా అంటున్నా నని కూడా అనుకోకు. ఇవస్పెట్టి తాళాలు దానికే యిచ్చేస్తాను. నాకేం కావలసినా దాన్నే అడుగుతాను. అది యిస్తేనే పుచ్చుకుంటాను."

"ఉపోద్ఘాతం చాలు, అస లేమిటో చెప్పండి."

"తీర్థయాత్రలు, దినాని కోనోము, సంతర్పణాలు, సమారాధనలు——"

"ఏం, ఆగారేం ?"

"సంసారం అంతా అదే నిర్వహించేస్తుంది. మరి, వివరాలెందుకూ ?"

"ఎవరి సంసారం ?"

తల యెగరవేసుకుంటూ ఆమె యిలా అడిగాటప్పటికి ఫులిక్కిపడిపోయా డతను.

"బుర్ర కూడా ——" అంటూ మాట నాన్చేసిం దామె; కాని, అంతమాత్రానికే కొండవిరిగి మీాద పడ్డ ట్టయిం దతనికి.

జుట్టుతీయించేసుకునీ, సైనుపంచె కట్టుకునీ తన కూతురు తన యింటోనే వంటలక్క అయివుండినట్టున్నా అనిపించింది.

కాళ్ళల్లో వొణుకు పుట్టింది, దీంతో

మనస్సు చెదిరిపోయింది.

ఇది గుర్తించి "మేనరికం వద్దో అని నే నెంత మొత్తుకున్నా, నాకీ మొగుడు వద్దు మొర్రో మంటూ అదెంత గోలపెట్టినా మొండికెత్తి దాని బతు కింతకి తెచ్చారు మీారు. పుట్టిన వొక్కబిడ్డా మోడయిపోయి అలో లక్ష్మణా అంటూ యేడుస్తూ వుంటే జాలి లేదూ మీాకు ? కనికారం పుట్టదూ ?"

"........................"

"దుఃఖం యెరుగరూ మీరు ?"

గిర్రున నీళ్ళు తిరిగా యతని కళ్లల్లో

ఆమె కేసి చూడలేకపోయాడు, ఆవాలకంతో

"అంత చక్కని పిల్ల మరొక్కర్తి వుందా భూమ్మీద ? దాని తెలివి తేటలకు హద్దూపద్దూ వున్నాయా ? దాని వొబ్బిడీ, దాని నిదానమూ, దాని ఆరిందాతనమూ యేమయిపోనూ ? దాని ఆశలు నిరాశ లయి, దాని బతుకు బగ్గంపా డయిపోవలసిందేనా?"

చెవులు గంగుర్లెత్తిపోయా యతనికి.

"నే నెందుకు చూస్తున్నానో కాస్త పరకాయించుకోండి. చదువుసంధ్య లబ్బాయి కనకనే ఆమంచితనమూ అబ్బింది దానికి. చదువే లేకపోతే—మీయింటి ఆడబడు చది—మీ అక్కలాగ కజ్జాకో రయిపోయి వుండును, గుర్తించుకోండి."

తన అక్క సంగతి బాగా తెలిసివుంటు దనుకున్నా డామెకి. తెలిసివుండినా యిప్పుడు మరిచిపోయి వుంటుం దనీ అను కున్నాడు.

కాగా, దీంతో తెల్లబోయాడు.

అదిన్నీ గ్రహించేసిం దామె.

అతనికి "నసాళం అంటెం" దనుకుంది.

"ఇక ఫరవాలే"దనిన్నీ నిశ్చయించుకుంది.

"మంచిమాటాడి పంపేద్దాం" అని దయతలిచింది, చివరికి.

"మంకుపట్టు పట్టా నని మీరు బాధపడనక్కరలేదు. ఇది తప్ప మీ రేమి చెప్పండి వింటాను. ఇదివర కల్లా వినలేదు టండీ!" అనడిగింది, లాలనగా.

తేరుకున్నా డతను, దీంతో.

"ఈవొక్కమాటా కూడా వినకూడదూ?" అందా మను కున్నాడు.

మాట నాలుకచివరికి వచ్చేసింది కూడా; కాని "నామాట వినడం నామోషీ అనుకున్నా రేమో మీరు. తల్లిమాటా వేరే గంపెడు సంసారం నిర్వహించుకుంటున్న అక్కమాటా వినడం కంటే తప్పు కాదు, చేసుకున్న పెళ్ళాం మాట వినడం" అందామె, చురచుర చూస్తూ, అంతలో.

కూతురికి పెళ్ళిప్రయత్నాలు చేసినప్పుడు తల్లికే కాదు అక్కకి తాను బానిస అయిపోయి వుండడం జ్ఞాపకం వచ్చిం దతనికి.

అప్పుడు కూతు రేడవడమూ, అందుకు జాలిపడి "నువ్వు మనిషివి కావూ?" అంటూ యిరుగూ పొరుగూ తనని నిరసించడమూ, అయినా, తాను హృదయం రాయిచేసుకోడమే కాక, భద్రమ్మని దాసీదానికంటె నికృష్టంగా చూడడమూ— ఇదిన్నీ జ్ఞాపకం వుం దతనికి.

తన మొండితనమే యింతకి తెచ్చిం దని బోధపడిం దతనికి; కాని, వయసువచ్చిన సుందరవితంతువు — సయూనా తన యేకపుత్రిక — పుంస్త్రీవేషం వేసుకుతిరగడమూ, పెద్దపెద్ద చదువులు చదువుతూ సభలకు వెళ్ళి పురుషుల మధ్య కూచుంటూ వుండడమూ — ఇదిన్నీ జ్ఞాపకం వచ్చి మళ్ళీ అభిమానం అందుకుం దతనికి.

కాగా "మరొకటీ మరొకటీ అయితే—" అంటూ యేమో అనబోయా డతను; కాని "మరొకటీ మరొకటీ కాక మరేమిటీ

యిదీ?" అంటూ ఝుమాయించి అడిగిం దామె, మాట సగం లోనే అందుకుని.

మళ్ళీ తెల్లబోయాడు.

మాటే ఆడలేకపోయాడు.

ఆమె మాత్రం వూరుకోలేదు.

"అమ్మాయి జోలి మీ కక్కరలేదు. ఆడవాళ్ళ కష్టసుఖాలు మొగవాళ్ళ కర్థం కావు. చావలేక బతికివున్నాను నేను. ఏడవ లేక నవ్వుతున్నాను. ఎదురొమ్ముమీద కుంపటిలాగ అమ్మా యిని భరించేదాన్ని నేను, మీ కేం తెలుస్తుందీ?"

ఒక్క దెబ్బతో అష్టోత్తరశతంగా ఓంకారనాధం చేసే గంట అయిపోయిం దీమాటతో అతని చెవి.

"ఒక్కనాడు మీరింట్లో లేకపోతే—వొక్కపూట మీరు కనపడకపోతే—ముప్పయ్యేళ్ళు నిండిన నేనే యెలాగో అయి పోతాను గదా, మొన్ననే పదిహేడేళ్ళు నిండిన పిల్ల అమ్మాయికి వైరాగ్యం కలగా లని మీ రెలా ఆసిస్తున్నా రండీ?"

మనస్సు గుబగుబలాడిపోయిం దతనికి.

"పోనీ — మీమాట చెప్పండి. నాతో మాట్లాడకుండా వుంటారా మీరు? నాకూడా కూడా తిరగడం మానుకుం టారా? నాకేసి చూడ్డం కూడా పనికిరాదు, కట్టిపెట్టేస్తారా?"

ఇలా అడుగుతూ చురుగ్గా కూడా చూసిం దామె

ఆ చూపులు భరించలేకపోయా డతను.

"గుర్రం దిగు ఈపాటి" కంటూ జబ్బపట్టుకుని యెవరో దిగ గుంజేసినట్టున్నా కాగా, మాట్లాడలేకపోయా డతను.

అత నేదో వొకటి అనగలిగితే యేమిటేమిటో అనేసు నామె; కాని అతని మౌనం విసుగుట్టించింది.

మరో క్షణం కూడా యెదురుచూసింది.

"ఒక్కదానికీ బదులు చెప్పకపోతే యేంచేతునమ్మా నేనూ?" అందామె, చేతులు తిప్పుకుంటూ చివరికి.

పూర్తిగా చిత్తయిపోయివున్నా డతను; కాని దీంతో వూపిరాడింది, మెల్లిగా.

నిర్లక్ష్యంగా యెదురుకుని, నిర్మొగమాటంగా నిలవతీసిస్నీ, వుండివుండి చివరి కిలాగ ఆమె స్త్రీసహజమైన ధోరణిలో పడి పోయాటప్పటికి పౌరుషం రేకెత్తిం దతనికి.

అయినా దెబ్బతిన్న పాము.

ఆలోచించి "ఇప్పుడే కాదూ మాట్లాడవద్దన్నావు నువ్వు?" అనడిగాడు మొండిగా, నిష్ఠురంగా చూస్తూ.

"సడే" అందామె; కాని వ్యవహారం మరో అంతస్థులోకి వెడుతోందా ని శంకించుకుంది.

అదే నిజ మైతే గ్రంథం తుంచెయ్యాలి, లేకపోతే చిక్కు లున్నాయి.

అలా తుంచెయ్యడంలో కూడా విలాసాలు చూపించే అవ కాశం వుంది, తన స్త్రీజాతికి.

కాగా, మేజామీద వుండిన ఫలహారప్పళ్లెం అందుకుని "యిలా తిరగండి" అందామె, చంటిపిల్లవా ణ్ణన్నట్టు బెల్లించి చూస్తూ.

ఇదంతా వోరకంట చూశా డతను.

"చేతిలోకి వస్తోంది పిట్ట" అనుకున్నాడు.

అక్కడ ప్రారంభమైన విలాసాలకు మూరాకు తోడగా లంటే తనది కోపం కాదన్నట్టు స్ఫురింపచెయ్యా లామెకి, కావ్యార్థ సూచనలాగ.

కనక ఉన్నవా డున్న ట్టామె కేసి తిరిగాడు లాఘవంగా.

"దగ్గరికి రండి"

మీదిమీదికి జరిగా డతను "మరేం చేస్తావో చెయ్యి" అన్నట్టు చూస్తూ.

"నా కేసి చూడండి"

నవ్వు వచ్చిం దతనికి; కాని అతిప్రయత్నంమీద బిగపట్టు కుని, గాంభీర్యం కూడా తెచ్చుకున్నాడు, ముందు.

అతితాపీగా మొగం తిప్పుకుని, అంతకంటేనూ మెల్లిగా ఆ మొగం పైకెత్తుకుని, మెల్లిగా కళ్లు పెద్దవిచేసుకుని, రెప్ప వెయ్యకుండా చూశాడు, చివరికి.

అతని ప్రయత్న మేమో ఆమె పాలించడమే.

ఊహ కూడా ఆమెను ప్రసన్నురాలిని చేసుకోడమే.

అయితే, నవ్వు బిగబట్టుకోడానికి చేసిన ప్రయత్నం అతి అయి, అతని చూపులకు కఠినతనం చేకూర్చింది.

అదంతా కోపమే అనుకుం దామె.

ఆమె గాంభీర్యం అంతా పూర్వపక్షం అయిపోయింది, దాంతో.

బెట్టుసరి కూడా నీరయిపోయింది.

దీనికి సాయం,—చెలికత్తెతో మాట్లాడుతూ వంకాయబజ్జి చేస్తున్న కూతుర్ని యేమార్చి వచ్చింది తాను.

ఇక్కడే కూచుంటే ఆమె కేకలేస్తుంది.

ఫలహారం కాకుండానే ఆ కేక వస్తుం దేమో ?

కనక, "తొరగా కానివ్వండి" అంటూ ఫలహారం చేయించింది, మధ్యమధ్య తాను కూడా కాస్త కాస్త పుచ్చుకుంటూ.

కాఫీ యిచ్చింది కొసరికొసిరి; కాని అతనామె చెప్పింది చేస్తూకూడా అలా బిగపట్టుకునే వున్నాడు మొగం.

ఇదంతా రసాభాస అయిపోయిన ట్టనిపించిందామెకి, దాంతో.

మొగాన బేలతనమున్నూ అలుముకుంది.

మరి వుండలేక బుజం పట్టుకుని కదుపుతూ "ఏం కోపం వచ్చిందా ?" అంటూ జాలిగా చూసింది

ఓః !

అఖండవిజయం పురుషుల కది.

ఏనుగెక్కినంత వుల్లాసం వచ్చిం దతనికి, దీంతో.

శృంగారవిలాసాలున్నూ పుట్టుకువచ్చాయి, అవ్యవధానంగా.

ఎడమచేత్తో ఆమె నడుము చుట్టవేశాడు, వెంటనే బుగ్గకి బుగ్గ ఆనించి పావురం లాగ కువకువలాడుతూ.

౨

ముతకకండువా మెడలో సవరించుకుంటూ వీధిసావట్లోకి వచ్చాడు, రామబ్రహ్మం.

అతనికోసమే అక్కడ కనిపెట్టుకుని వుండిన వెంకుసోదెమ్మ "ఏమాలోచించావు నాయనా ?" అనడిగేసింది నిశ్చలంగా చూస్తూ, వెంటనే.

"ఆలోచించాను గాని యింకా యేమీ నిశ్చయించలేదమ్మా"

"ఏమిటీ అంటే ?"

పోలీసుల అదమాయింపు లా కనపడిం దతని కిది.

ఇంటిల్లపాదికీ తాను లోకువ అయిపోయివుండిన ట్లనుమానం పుట్టి, అభిమానమున్నూ ముంచుకువచ్చేసింది.

పురుషకారం యెలా వుండినా యెత్తింది మగజన్మ మరి.

పైగా గ్రాడ్యుయేటు — పెమీ అయితే యేంగాక.

కనక, యిది బాగాలే దనుకున్నాడు

ఇక యిలా జరగనివ్వకూడ దనిన్నీ నిరుకుచేసుకున్నాడు

"బదులుచెప్పకపోతే యేం ?" అనుకున్నాడుకూడా; కాని "చదువు చెప్పించడమా మాన్పించడమా అని" అంటూ నోరు జారిపోయింది.

పోనీ అంటే, అవతలి మనిషి అతణ్ణి కన్నతల్లి.

ఆయింటో—అతనిమీద కూడా ఆమెకీ వున్నాయి కొన్ని అధికారాలు, సహజంగా

పైగా, భర్త అకాలమరణం పొందిన దుఃఖం అంతా మరిచిపోయి, మూడుమాసాల గుడ్డుని పెంచి యింతవాణ్ణి చేసుకుందామె.

తన చెప్పుచేతల్లోనుంచి జారిపోకుండా మిక్కిలి జాగ్రత్త పడుతూనున్నూ పెంచుకుం దామె.

ఇప్పటికీ ఆజాగ్రత్త మరిచిపోలే దామె.

నలభై యేళ్ళవా డతను; కాని చంటిపిల్లవాణ్ణి ఆజ్ఞ పెట్టినట్టు నడిపిస్తూవుంటుం దతణ్ణి, యెలాంటి సందర్భంలోనూ కూడా.

కాగా "చెప్పించడం యిదివరకే జరుగుతోంది, యిక నువ్వాలోచించవలసింది మాన్పించడం మాటే" అంటూ సాగ తీసుకుంది, చేతులు తేలవేసుకుంటూ.

అక్కడ యేదో విధంగా తప్పించుకువచ్చాట్టప్పటికిక్కడ యిది.

ఇంటికంతకీ తానొక్కడే మొగవాడు.

యజమాని; కాని ఉన్న యిద్దరు స్త్రీలూ తనమీద అధికారం చెలాయిస్తూనే వుండడం చాల బాధపెట్టిందతణ్ణి.

కాని, కిమ్మనలేకపోయాడు.

యథాపూర్వకంగానే అందుకుందామె.

"చిన్నాడవూ చితకాడవూ కాదు నువ్వు, కాస్త పెద్దతరహా నేర్చుకోవా లీపాటికి."

ఇలా అందేగాని, ఆవాతావరణమే యెరగనివాడికి, ఇవాళ హఠాత్తుగా పెద్దపరహా వస్తుందా ?

ఇది యోచించుకోలేదామె

ఎంతసేపూ తనకి విధేయుడయి వుండేటట్టు చూసుకుంటూ వచ్చినందుకు, పెళ్లానికిన్నీ విధేయుడయి వుండే ధోరణే అబ్బిందతనికి.

అయితే, యీామె వ్యవహర్త.

ఆమె ప్రణయవతి మాత్రమే.

కాదంటే, విలాసవతిన్నీ.

పరోక్షంగా నయినా తానింటికి యజమానురాలు కనక, తన భర్త తన కనుకూలుడై వుండాలనుకుంటుం దామె.

ఇది యెప్పుడో గుర్తించేసింది వెంకమ్మ.

అది మొదలు, సమయం వచ్చినప్పు డల్లా కోడలిని దూరంగా నెట్టుకుంటూనే వస్తోం దామె, మెళుకువగా.

బయట వుండి సాటివాళ్ళని చూసినప్పు డేమనుకున్నా — ఇంటో వుండినా లోపల్లోపల యేమనుకోగలిగినా అత నందు కనుగుణంగానే సంచరించుకుంటున్నాడు.

ఇక్కడే వుంది భేదం, చిన్నప్పుడే తండ్రి చనిపోయిన మొగ వాడికీ, తండ్రి చెప్పుచేతల్లోనే పెరిగిన మొగవాడికీనీ,

నిజానికి, కొడుకు తెలివితేటలు కావా లనడంలో తల్లికీ తండ్రికీ వొకరక మైనదే శ్రద్ధ; కాని వీధికి వెడితే దుస్సహ వాసాలలో పడిపోతా డేమో అని — కనీసం స్వాతంత్రించడం అయినా నేర్చుకుంటా డేమో ఇంటోనే మూసిపెట్టుకుంటుంది తల్లి, కొడుకుని.

తండ్రి మాత్రం అలా కాదు, ఇటు దుస్సహవాసాలలో పడకుండానూ చూసుకుంటాడు, అటు స్వాతంత్రుడూ వ్యవహర్తా కూడా అయేటట్టూ చూసుకుంటాడు, కొడుకుని.

వీధికి వెళ్ళే మొగవాడికే వుండే దృక్పథం యిది.

రామబ్రహ్మం దీనికి దూరం అయిపోయాడు, చిన్నప్పుడే.

కాగా, తల్లి అనా భయమే, పెళ్లాం అన్నా వొణుకే మొదణ్ణుంచీ అతనికి.

అయితే అటు మాతృవాత్సల్యమూ, యిటు భార్యా ప్రణయమూ గూడా పుష్కలంగా అనుభవిస్తున్నా డతను.

వీధికి మాత్రం వెళ్ళలేడు.

ఎలాంటి వ్యవహారం అయినా అర్థం అవుతుంది; కాని నడవదు.

నడిపించుకుందా మన్న చూపే లేదు.

మొదణ్ణుంచీ సంసారం తన గుప్పిట వుంచుకుని వుండిన వెంకు సోదెమ్మ కిదీ కావలసింది.

అయితే, చిన్నతనం కావడంవల్ల పెళ్లాం మాట అంటే తియ్యగా వుండినా తాను కర్రెత్తజేసినప్పుడూనా ?

3

ఈదిలాసాతో మళ్ళీ అందుకుం దామె.

"నువ్విలాగ నీళ్లు నములుతూ కూచుంటే వల్లమాలిన అప్రతిష్ఠ చుట్టబెట్టుకుంటుంది సుమా."

"చదువుకంటే అప్రతిష్ఠ యేమిటమ్మా ?"

"ఆ !"

"పోనీ, పాఠశాలకి వెడుతోం దేమో అంటే లేదాయె. నాలుగ్గోడల మధ్యా — ఇంటో కూచుని, చడీచప్పుడూ లేకుండా —"

"అదేమిట్రా నీమాటలూ నువ్వూనూ? ఇంటో కూచుని అయితే మాత్రం అదేమి చదువురా ?"

"ఏం ?"

"నువ్వు వచ్చి మావాళ్ళకి తెలియకుండా నన్ను తీసుకుపో" అంటూ కృష్ణమూర్తికి వుత్తరం రాస్తుందిట రుక్మిణీదేవి. అపళంగా వచ్చి అతగాడు అమాంతంగా ఆమె నెత్తుకుపోయి— ఇలాంటిదేనా యీడువచ్చిన పిల్ల నేర్చుకోవలసిన చదువు ?"

"ఏమిటీ?" అనిపించిం దతనికి.

అరికాలిమంట నెత్తి కెక్కింది; కాని అది రుక్మిణీదేవికల్యాణం కథ అన్నమాట జ్ఞాపకం వచ్చిం దంతలో.

"భావకవుల రచనలు చదివితే యేమో గాని మహాభక్తుడు కదా పోతరాజు రచన చదివినా చెడిపోతారా ఆడపిల్లలు?" అనుకున్నాడు, దీనిమీద.

అది తీరకపోగా "మరి, యిప్పటి యేబ్రాసిపిల్లలు రాసేటట్టే రాసిం దేం వుత్తరం రుక్మిణీదేవి?" అంటూ మరో సందేహం కలిగింది.

"అందుచేతనే కామోసు అమ్మకీ గుంజాటన?" అనిపించింది.

అయితే, అటు చూస్తే, కూతురి దృష్టి చెడుతుం దన్న అపాయశంక కనపడింది; కాని యిటు చూస్తే, స్వతంత్రించి వ్యవహరించవలసిన చిక్కు కనపడుతోంది, తనకి.

కాక,—స్థితి వున్నందుకు, చక్కగా పొద్దున్న బిలి యర్డు తన్నా, సాయంత్రం టెన్నిసన్నా ఆడుకోకుండా ఈపాడు గొడవ లేమి" టనిపించింది.

"రాగాలు తీస్తూ, కళ్లు తిప్పుకుంటూ పాతికేళ్ళవాడు పాఠం చెప్పడమా?" అంటూ ప్రారంభించింది, మళ్ళీ ముసలమ్మ.

ముసిలిపండితుడు చెబితే పనికివస్తుంది కదా?" అనడంగూడా మనుకున్నాడు; కాని పశం కాలేదు.

ముసిలావిడే అందుకుంది.

"ఎక్కే గుమ్మమూ దిగే గుమ్మముగా ప్రయివేట్లు చెప్పి పొట్టపోసుకునేవాడికి అన్నట్టంచుల పంచెలూ ఆజరీకండువాలూ

యెక్కణ్ణుంచివస్తాయో, అవెక్కడి సెంట్లో, ఆతాంబూలానికి దీవిరామయ్యూ వుందో లేదో—"

"తక్కిన యిళ్ళవాళ్ళెందుకు దెప్పించుకుంటున్నారూ ఆయనచేత ?"

"అయితే ?"

"మన కెందు కీ సందేహం ?"

"వాళ్ళ కర్మం, మన కేం ?"

ఝామాయించి యిలా అడిగేసిందే గాని, తన మాటలో తనకే న్యాయం కనపడలే దామెకి.

ఆలోచించింది.

"సుందరి యేమి చేస్తోం దండీ అమ్మమ్మగారూ ?" అంటూ వస్తా డాపిల్లాడు అమ్మాయి కొడుకు కూతురా ? తా నేమో నాకు కూతురి కొడుకా ? వాడి యెలా కల్పించాడో చూశావా ?" అనడిగింది, వెంటనే "ఏం చెబుతా" వన్నట్టు చూస్తూ

"ఆ, ఆ" అనుకున్నా డతను.

దడా దడా కొట్టుకున్నా యతని గుండెలు.

"ఆహితాగ్నుల కుటుంబంరా మనదీ. నీపూర్వు లెవరూ వొకరిచేత వేలు పెట్టి చూపించుకో లేదురా" అని కూడా అంది, ఆవేడి తగ్గకుండా.

అయితే, వారి నెవరినీ యెరగ డతను: కాని ఆపూర్వులు— ముఖ్యంగా—అతని పితృపితామహప్రపితామహులు ముగ్గురూ వచ్చి తన యెదుట నుంచున్న ట్టనిపించిం దతనికి.

తనలాగ అప్రాచ్యవేషంతో కాక, నీరుకావి ధోవతులు కట్టుకునీ, కాశ్మీరుశాలువులు కప్పుకునీ, కుండలాలున్నూ ధరించీ బ్రహ్మవర్చస్సంపన్నులై వున్నారు వారు.

తళతళ మెరుస్తూ వారిచేతుల్లో చిన్నచిన్న రాగిజారీలున్నాయి.

"మేము స్వతంత్రులంగా బతికాం. మా సంసారాలు మేము స్వయంగా నిర్వహించుకున్నాం. మాభార్యలను మేము ధర్మపత్నులనుగా చూసుకున్నాం, ఆటవస్తువులుగా కాదు. మా తల్లుల మాటమీదా, మా తోడబుట్టువుల మాటమీదా మా ఆడపిల్లల గొంతుకులు కొయ్యలేదు మేము" అన్నట్టున్నూ అయింది వారు.

చేత్తో దేవేసినట్టయిపోయిం దతని మనస్సు, దీంతో.

"అమ్మ చెప్పినట్టు నడుచుకోడమేనా, కూతురి బతుకు చూడ్డం యేమయినా వుందా?" అన్న ప్రశ్న మొక్కణ్ణుంచో వచ్చి చెవులు గింగురుమనిపించింది.

"అమ్మా యేమంటుందీ?" అనడిగాడు దురుసుగా దీంతో.

"మచ్చికపడింది, మాంతా నంటుందా అది?"

"అడిగే దొకటీ చెప్పే దొకటిన్నీ" అంటూ విసుక్కున్నాడతను, మొగం పక్కకి తిప్పుకుని.

"కాకపోయినా, దాని యిష్ట మేమిట్రా?" అంటూ నిలవ సింది ముసలమ్మ.

ఒక్క నిమిషం అత నిలా చూడలేదు.

తల్లిమాట మాత్రం చెవిని పడింది, ఆనిమిషాన.

"చదు వబ్బుతోంది గాని లోకజ్ఞాన మేదీ చిట్టితల్లికి? కనక, అమ్మ అన్నమాట నిజమే" అనుకున్నా డతను.

"న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి" అన్న కారిక కూడా గభీమని జ్ఞాపకం వచ్చింది; కాని "మీఅమ్మ మాత్రం ఆసూత్రం కిందికి రాదుటోయ్?" అంటూ యెవరో టొంకాయించినట్టయింది.

నిర్విణ్ణు డయిపోయాడు.

"ఆపిల్లాడు వస్తే యిక మాఅమ్మాయి చదువుకోదు వెళ్ళిపొమ్మని చెప్పేస్తా" నంటూ ముసలమ్మ అందుకుంది, అతని తటపటాయింపు చూసి.

అప్పటికీ అతనికి నిర్విణ్ణత వదలలేదు; కాని అవతలివైపున "జాగ్రత్త" అని తర్జనితో నిషేధిస్తూ భద్రమ్మ ఉగ్రమూర్తి కనపడింది.

స్తబ్ధుడే అయిపోయాడు, దాంతో అతను.

"ఏమంటావ్?" అనడిగింది ముసలమ్మ, చూసిచూసి.

"................"

"మాట్లాడ వేమిరా?"

"................"

"అక్కా బావా అక్కడ వీధికి రాలేక కుళ్ళిపోతున్నారురా."

"ఎందుకూ?"

"అయ్యో, అయ్యో —"

"కుళ్ళి కుసిల్లిపోవలసినంత వుప్పెన యేం వచ్చిం దమ్మా వాళ్ళకి?"

"చెట్టంత కొడుకు బుగ్గయిపోయి—ఈడు వచ్చి రంభలా వున్న కోడలు వీధెక్కి చదువులు వెలిగిస్తాం దంటే—ఇదేమి విపరీతం రా, నీకింత మంచీ చెడ్డా తెలియకుండా వుందీ ?"

"మన అమ్మాయి మంచిచెడ్డలు మనం చూసుకోమూ ?"

"చూసుకోమనే కాదూ నేను చెబుతున్నది మాత్రం ?"

"స్నేహితులతో డబ్బీలు కొట్టడంలో వున్న శ్రద్ధ సంసారం విషయమై లేదా యేమిటి మనకి ?" అని తనకి తానే ఆకాంక్షించుకున్నా డతను.

"ఛా, యిక యీపోసుకోలు తిరగాటం మానేస్తే బాగుంటుం దేమో ?" అనుకున్నాడు కూడా; కాని మొగాలు వేలవేసుకుని యెందరో స్నేహితులు తనకోసం సమాజంభవనంలో పడిగాపులు పడివుండినట్టు కనపడిం దతనికి.

"నువ్వొక్కడవ్వూ లేకపోతే మే మెంతమంది వుంటే మాత్రం యేమి ప్రయోజనమూ ?" అని వారు దేవుళ్ళాడుతున్నట్టున్నా కనపడింది.

తానే వారిలో గొప్పవా డన్న గర్వం పుట్టుకువచ్చిం దతనికి దీంతో.

"పాపం—దరిద్రులు" అనుకున్నా డింగ్లీషులో.

పైతృకంతో వేషాలకు పోయేవా రందరిదీ యిదే మచ్చు లోకంలో.

తమ జాతి — తమ దేశం — తమ జిల్లా — తమ వూరు — తమ సంఘం — కనీసం తమ జట్టు తమ దయాధర్మభిక్షాలమీదే నడుస్తున్నట్టు వారి భావన.

అందులోనూ, అందరికంటే యెక్కువ వున్నవాడేమో రామబ్రహ్మం మరీనూ.

కాగా "వెళ్ళాలి" అంటూ తొందర పుట్టేసిం దతనికి.

మనసులో సంకల్పంతో పాటు కాళ్ళల్లో చలనమున్నూ కలిగింది.

ఒక్క అడుగున్నూ పడింది వీధికేశి; కాని మొగం పైకెత్తుకునేటప్పటికి తల్లి రూక్షేక్షణాలు కళ్ళల్లో గుచ్చుకున్నాయి.

"చూడు" అంటూ గద్దిస్తున్న టందుకుని "అల్లుడు చచ్చిపోయినందు కేమయినా విచారిస్తోందా నీపెళ్ళాం?" అనడిగింది.

మాట అందలే దతనికి.

"పోనీ అంటే, సుందరమ్మయినా దుఃఖం యెరుగునా?"

అడిగి వూరుకోలేదు ముసలమ్మ, తెగ సాగతీసుకుంది.

అదెందుకో అర్థం కాలేదు రామబ్రహ్మనికి.

పెళ్ళికాకపూర్వం ధుమధుమలాడుకుంటూనే వుండేవారు సుందరీ కిష్టప్పానూ, ఎప్పు డొకచోట చేరినా.

అనిష్టానికి సాయం సిగ్గొకటి — పెళ్ళయాక చూడ్డమే మానుకుం దతణ్ణి ఆమె.

ఈస్థితిలో రజస్వల అయిం దామె

స్త్రీ కంటికి కొత్త వెలుగు కనపడే దశ అది.

పరోక్షంలో వున్న భర్త రూపం స్ఫురిస్తూ వుండడమూ, మాటిమాటికీ చూపు అటు మళ్ళుతూ వుండడమూ, భావనలో యేదో మాధుర్యం పొడగట్టడమూ జరిగే సమయం అది; కాని సుందరమ్మ రజస్వల అయిందన్న శుభలేఖ పట్టుకువెళ్ళిన

పురోహితుడు, కిష్టప్ప సుస్తీగా వున్నాడన్న కబురు పట్టుకు వచ్చా-వచ్చాడు, కాకినాడనుంచి.

మరో రెండు రోజులకు "అబ్బాయిని ఆస్పత్రిలో చేర్చారుష రా" అని చెబుతూ ఎగిరి కాకినాడ వెళ్ళిపోయింది ముసలమ్మ.

అదేమిటో యెందుకలా జరిగిందో చెప్పినవారెవరూ లేక పోయారు, యింకో రెండు దినాలకు కిష్టప్ప మరణవార్త తప్ప.

అయినప్పుడు "సుందరమ్మ అయినా దుఃఖం యెరుగునా?" అనడిగితే యేమిటీ చెప్పడం?

ఇదేమీ ఆలోచించలేదు ముసలమ్మ.

"అసలు, నీ పెళ్ళామే మర్చేస్తోంది దాన్ని, నేనెరగనూ?" అంటూ మళ్ళీ అందుకుందామె.

"ఎలా మారుస్తోందీ?"

"నేను చెప్పాలా?"

"..................."

"ఈమాత్రమూ గుర్తించలేవ్రా నువ్వూ?"

"..................."

"ఇల్లు గుల్లచేసుకుని చెప్పించాను నీ చదువంతా యేమయి పోయిందీ?"

ఏమిటో అనుమానం.

ఎందుకో కంగారు.

నోరు విప్పి తన తల్లి చెప్పలేని పాడుపను లేమయినా—

చర్రున కోపం వచ్చిందతనికి.

వూగిపోయాడు, దాంతో.

కాని తానందుకు పూనుకుంటే సుందరమ్మ కాదు, భద్రమ్మ యెదురుకుంటుంది, తనని.

చల్లబడిపోయా డతను.

ముసలమ్మే అందుకుంది, అవ్యవధానంగా.

"నీమామగారు వీరేశలింగానికి స్నేహితు డని లోకం అందరూ యెరుగుదురు."

"అయితే ?"

"అయ్యో, అయ్యో—"

"కాకపోయినా, యిప్పు డాయన లేరుగా ?"

"మరి నీమామగారు ?"

"........ తప్పుతప్పు, ఎవ రయినా వింటే బాగుండదు, వూరుకో యీపాటికి."

"ఎందు కూరుకోవాలీ ?"

"................"

"ఎవడ్రా నాయెదుట నుంచుని నీకిది తగ దనగలిగేవాడు ?"

"నువ్విలాంటి మాట లంటావు కనకనే నీకూ నీకోడలికీ పడకపోడం"

"పడకపోతే పడకపోతుంది పోనీ."

"................"

"దానివల్ల నాకేం దిగబడిపోతుందీ ?"

"................"

"నన్నేం చెయ్యగలదురా అదీ ?"

"నువ్వు మాత్రం దాన్నేమి చెయ్యగలవూ ?" అనుకున్నా డతను, మొగం అటు తిప్పుకుని.

"పోరి, అమ్మాయిని నేను కిష్టప్ప కిప్పించా నని—"

"అవును."

"అక్కకీ బావకీ అప్రతిష్ఠ రావా లని—"

"అదేమిటి మళ్ళీ ?"

"పిల్ల మనస్సు—"

"ఏమిటి పిల్లమనస్సు ?"

కొంచెం నిష్ఠురంగా అడిగా డీమాట.

"ఏమిటమ్మా నీగోల ?" అని కూడా అడిగాడు, పురపుర చూస్తూ.

"గోలకిందే కట్టేశావా నాది ?"

"కట్టను, ఏమిటో చెప్పు, మరి."

"నిన్నగాక మొన్న, వొక కోమట్ల పిల్ల, మళ్ళీ పెళ్ళిచేసుకుని మన వీధిలో వూరేగింది, 'నన్నే చూసుకో' మంటూ."

"ఊరేగిం పెందుకోసం మరి ?"

"సడే."

"..................."

"పోనీ దాని జోలి నా కెందు గ్గానీ—సంబరపడూ చూశారు అమ్మాయీ నీపెళ్ళామూను, అరుగెక్కి."

"ఇంకెవరూ చూడలేదూ ?"

"చూడకేం ?"

"వాళ్లు తలుపులు బిడాయించుకునే చూశారా, యింటో వుండి ?"

"అదా యేమిటి మాట ?"

"కాకపోతే మరేమిటి ?"

"చూసి తక్కినవా ళ్ళందరూ ఛీ ఛీ అన్నారు."

"అందరూనా ?"

"అందరూనా అంటే అందరికీ కావాలా యేమిటి ?"

"నీకు మాత్రం యెందుకూ ?"

"..................."

"..................."

"మన యింటి పద్ధతి బాగా లేదు కనక."

"బాగా లేని దేమిటి ?"

"అలా వికటంగా అడిగితే___"

"నీవేదాంతం యేమిటో నాబుర్ర కెక్కడం లేదు. ఏమిటో పెంచుకుపోతావు గాని, అసలు సంగతి___"

"నువ్వు గ్రహించుకోవాలిగాని, యింతకంటే యేమి చెప్పనురా నేనూ ?"

"చెప్పకపోతే చల్లగా వూరుకో. నువ్వూ నీకోడలూ ఏదో కుళ్ళు పెంచుకుంటూ మధ్య నన్నేడిపిస్తున్నారు. మీ యిద్దరి మధ్యా గానుగులో చెరుకు లాగ నలిగిపోతున్నాను నేను. మీ తగువులు తీర్చడం నావల్ల కాదు."

టెన్నిస్ బాటు చేతిలో వుందేమో, యెదటివాడు కట్ చేస్తే కోర్టులో లాగ, వొక్కటే అంగ వేశాడు, వీధిలో కతను.

"వెళ్ళిపోతావురా ?" అంటూ గడపదాకా వెళ్ళింది, ముసలమ్మ; కాని అప్పటికప్పుడే మళుపు తిరిగేశాడు కూడా.

"......హారి చచ్చు పెద్దమ్మా, వెళ్ళిపోతావురా?...... నీదగ్గిర యింత చేవ వుంది కనకనే వొంటికాలి భరతం ఆడుతోం

దావగలాడి......అమ్మమ్మనిట నే నీ నిర్భాగ్యుడికి. నామను మడు చచ్చి నే నేడుస్తూ వుంటే—రానీ చెబుతాను.''

ఇలా రుంజుకుంటూ అరుగుమీదే కణాయించు కూర్చుం దామె.

౪

"చూ—శావుటే అమ్మా'' అంటూ గునుస్తూ వచ్చింది సుందరమ్మ.

పిండివంట యేదో తయారుచేస్తోంది భద్రమ్మ, వంటింటి వసారాలో.

తదేకదృష్టితో చేస్తోంది.

కాగా, యిటు చూడకుండా "యేమి టమ్మా ?'' అనడిగింది, అంత తొందరలో కూడా గారాంగానే.

"శాస్త్రిలుగారు రాలేదుట.''

"ట ?''

"అవును.''

"ఎంచేతో ?''

"వచ్చారుట; కాని వెళ్ళిపోయారుట.''

"ఏమో ?''

"ఏమో ''

"నాయనమ్మ వేనా యీమాటలు ?''

"అవును.''

"అన్నీ వేషాలు. ఆడదా మనుకోంటోంది ఆట'' అంటూ

తల తాటించుకుంది భద్రమ్మ, చేతిలో వున్న పని ఆపి, గ్రీవా భంగాభిరామంగా చూస్తూ.

"ఉండకుండా వెళ్ళిపోయినప్పుడు వచ్చినా రానట్టే కాదా—"

"అనడిగిందా ?"

"అడిగిం దమ్మా."

"తర్కం అంతా కురిపించేసిందే !"

"జీతం జీతం అంటూ గొణుక్కుంటూ వెళ్ళిపోయారుట."

"ఆమాట యెందుకు వచ్చిందో ?"

"అడిగాను, 'ఇంతకంటే పెద్దజీతం వచ్చే పొరం దొరికిందేమో మరి' అంది."

"అలాగేం ? అంతా కల్పన. ఏవో పుల్లవిరుపు మాటలని—"

"పుల్లవిరుపు మాటలతో కుదిర్చిందో లేదో ?"

"ఎన్నిమాట్లు పిలిచారో పాపం."

"పిలుపందకుండా తలుపు వేసేసిం దేమో ?"

"అంత జాణ కాదనా ?"

"నిన్నూ పిలవరుట, తననీ పిలువరుట, యెప్పుడు వచ్చినా నన్నే పిలుస్తారుట—విన్నావా ?"

"అలాగా ?"

"మేడమీద వసారాలో నుంచుని కనిపెడుతూనే వున్నాను నేను. అయితే, అది కాదని యిదీ, యిది కాదని అదీ ప్లేటు మార్చడంలో ఫోనుదగ్గిర నాలుగైదు నిమిషా లుండిపోవలసి వచ్చిం దొకమాటు. ఆసందుబాట్లో జరిగివుంటుం దది."

"అంతే అంతే."

"సమయానికి నాన్నారు కూడా లేకపోయా రింటో"

"రానియ్యి, అదేమిటో కనుక్కుంటాను."

ఒక్క క్షణం వూరుకున్నా రిద్దరూ.

భద్రమ్మ పని అందుకుంది.

ఇంకో క్షణం వెనక్కీ ముందుకీ తక్కిళ్ళాడి "ఇప్పుడు వాళ్ళ రామలక్ష్మికి పాఠం చెబుతూ వుంటారు" అంది సుందరమ్మ, సిగ్గు తెమల్చుకుంటూ

"సోమశేఖరం మామయ్యగారి యింటికి వెళ్ళి వాళ్ళ లచ్చిగాణ్ణొకమాటు తీసుకురా నువ్వు."

"ఎందుకే అమ్మా ?"

"నీకు పాఠం చెప్పడానికి భోజనం చేసి రాత్రి రమ్మని కబురు చేస్తాను, శాస్త్రిలుగారికి"

దీనిమీద ఏదో అనబోయింది సుందరమ్మ; కాని సాహసించ లేకపోయింది.

పోనీ అంటే, అనకుండానూ వుండలేకపోయింది.

ఒక్కక్షణం వూగిపోయిం దీ ద్వైవిధ్యంతో ఆమె.

ఉండుండి సాహసంచేసింది చివరికి; కాని "పోనీ___" అని మాత్రమే అనగలిగింది.

"ఏమంటావు తల్లీ ?"

"................"

"చెప్పవే అమ్మా ?"

"నీకు తెలవదా యేమిటి ?"

"ఈపని తొందరలో నా కేమీా తోచడంలే దమ్మా."

"మైసూరుపాకు చేస్తున్నావు కాదా యేమిటి?"

"చేస్తే?"

"...................."

"శాస్త్రిలుగారికి—"

"ఏమో నాకు తెలవదు" అంటూ బుంగమూతి పెట్టుకుంది సుందరమ్మ, మొకం అటు తిప్పుకుని.

ముక్కలు మరో పళ్ళెంలో పేరుస్తూ ఆలోచించింది భద్రమ్మ. పని మానేసి దృష్టి యేకాగ్రం చేసుకునిన్నీ ఆలోచించింది.

"ఇం కేమిటీ మరీ?" అంటూ యిటు చూస్తూ అడిగింది, అటు పేరుస్తూనే.

సుందరమ్మ కూడా సరిగా అప్పుడే అటు చూసింది, తల్లి వాలకం గుర్తిదా మని.

ఇద్దరి కళ్ళూ అభిముఖా లయినాయి.

ఇద్దరి చూపులూ కలిశాయి.

ఇద్దరికీ వూహా కూడా అందింది.

"భోజనాని కూ్కడా రమ్మంటాను, సరా?" అంది భద్రమ్మ.

సిగ్గు మరీ ముంచెత్తగా తలుపుచాటున నక్కింది సుందరమ్మ.

"అంత సిగ్గెందుకు తల్లీ యీమాత్రానికి? మరి లచ్చిగాణ్ణి తీసుకురా తొరగా" అంటూ మళ్ళీ పని అందుకుంది భద్రమ్మ.

ఓరచూపులు చూసుకుంటూ గుమ్మందాకా అడుగులో అడుగు వేసి, తరువాత వూచ అయిపోయింది సుందరమ్మ.

"వెర్రితల్లీ" అనుకుంది భద్రమ్మ, అది గుర్తించి.

ఆమాత తృదయం వుప్పొంగిపోయింది ఆముగ్ధవిలాసానికి.

౫

మేడమీద పనుండి భద్రమ్మ మెట్లదగ్గిరికి వచ్చేటప్పటికి "ఉత్తరం రాశాడు మా బావ" అంటూ నాలుగు కాగితాలు చేతబుచ్చుకుని హాల్లోనుంచి వచ్చి కలుసుకున్నాడు రామబ్రహ్మం.

"ఏదీ ?"

"ఇంగ్లీషులో రాశాడు."

"సీమనుంచి యిప్పుడే వోడ దిగారు కామోసు దొరగారు."

"..................."

"ఏమి రాశా రింతకీ ?"

జాబు చేత్తో పుచ్చుకుని ఆమె సంబరపడుతూ చదువుకుంటుం దనుకుని రాలే దతను.

తాను చదివితే సావధానంగా వింటుం దనుకునీ రాలేదు.

తరువాత యేమి చేసినా, ముఖ్యాంశం అయినా వినకపోదు గదా అని అతని ఆశ.

రెండు రోజుల కోమాటు యిలాగ వుత్తరం మీద వుత్తరం వస్తే కొంచెం మయినా ఆమె పస్తాయించకపో దనిన్నీ అతని నమ్మకం.

"కనక, దారికి తీసుకురాలేకపో" మని అతని దిటవు; కాని ఆమె మొగం చిట్లించుకోడం చూసి, వినకుండానే పైకి వెళ్ళిపోతుందేమో అన్న ఆత్రంతో "చాలాదూరం రాశాడు, పాపం" అన్నాడు, జాలిగా.

"వారి పాపపుణ్యాల జోలి మన కెందుకూ ?" అందామె, ముక్కా మూతీ తిప్పుకుంటూ, అవ్యవధానంగా.

"కాకపోయినా, అంత దూరం కూడాకూడా రావడానికి నా కిప్పుడు తీరికా లేదు, వోపికా లేదు" అనిన్నీ అంది, వెటకారంగా.

అంటూనే అడుగు ముందుకి వేసేసింది.

"నుంచోవ్వూ ?"

"................."

"మాట."

"ఏమి టా మాట ?"

ఆలస్యం చేస్తే యీ అవకాశం కాస్తా జారిపోతుం దను కున్నా డతను.

విషయం సూచిస్తే వాదాని కయినా ఆమె సిద్ధపడుతుం దనీ, ఆ సందర్భంలో కొంత కాకపోతే కొంత అయినా మనస్సు మార్చవచ్చు ననిన్నీ అనుకున్నాడు.

"అమ్మాయి చదువు మాన్పించమని రాశాడు" అన్నాడు గభీమని.

ఇది వింది, గభీమని వెనక్కి తిరిగి, యెక్కిన ఆవొక్క మెట్టూ కూడా దిగి, వురిమి చూస్తూ అతని యెదట నుంచుం దామె, ముందు.

చెయ్యి జాడించింది, తల తాటించుంకుది. "మానిపించంగాక మానిపించం అని రాసెయ్యండి వెంటనే" అంది తరవాత, వొత్తివొత్తి.

గతుక్కు మనిపోయా డతను.

"అగ్గిపుల్ల గీసి ముం దావు త్తరం అంటించెయ్యండి, వెళ్ళండి" అంటూనున్న వురిమింది, వీధికేసి దారి చూపిస్తూ.

వెళ్ళవలసినవాడే అతను; కాని స్తబ్ధుడయిపోయి వుండడం వల్ల కదల్లేకపోయాడు.

"కొడుకు చచ్చాక గూడా తమ పెత్తనం యేమిటీ బోడి పెత్తనం ?" అంటూ రుంజుకుందామె, కరుగ్గా చూస్తూ.

"సబబే" అనిపించిం దతనికి; కాని ఆదురుసుతనానికి మాత్రం కించపడ్డాడు.

ఆమెకి వుక్రోషం తీరలేదు.

"లేనిపోనివి కల్పించి యేమిటేమిటో మీఅమ్మ వుత్తరం రాసి వుంటుంది. ఇందులో ఆవిడ ప్రమేయం కావలసినంత వుంది, నాకు తెలుసు పూర్తిగా."

"ఊళ్ళోవాళ్ళున్నూ నన్నాక్షేపిస్తున్నారు"

"ఎందుకో ?"

"...................."

"ఎవరెవరో ?"

"...................."

"ఏమనో ?"

"చదువు మాన్పించడం యిష్టం లేకపోతే చెప్పడానికి ముసలి పండితు లెవరూ దొరకలేదా——"

"చదువు మాన్పించ మని కాదుగదా ?"

"వాళ్ళ వుద్దేశం మాన్పించ మనే. ముసలిపండితుల ప్రస్తావన మనం చేస్తున్నదానికి సవరణ."

"పనిలేని మంగలి యేమో చేశాడట."

"...................."

"వెంకటదీక్షితులుగారి సోమిదేవి కాళ్ళకి జోడు తొడు

ఉక్కనీ, నెత్తిమీద గొడుగు వేసుకునీ నన్నే చూసుకో మంటూ మొగరాజులను రాసుకుంటూ కాలేజీకి వెడుతూ వస్తూ వుంటే నోరెత్తలేనివాళ్లు—"

"అతనికీ చెప్పి చూశారు."

"చూసి ?"

"..........వినకపోతే వాళ్ళేం చేస్తారూ ?"

"మనమూ అంతే అయితే ?"

"అప్పుడూ అంతే చేస్తారు; కాని—"

"కానీ యేమిటీ మళ్ళీ ?"

"మన విషయమై వారు చాలా బెంగపెట్టుకున్నారు."

"ఎంచేతో ?"

"మన వంశం అలాంటిది, మరి."

"అలాగ టండీ ?"

"..................."

"మరి, ఆ బెంగ పెట్టుకున్నవారి వంశాలు ?"

"..................."

"పోనీ వంశం వంశం మహా గొప్ప చెప్పుకుంటున్నారు కదా మీరు, మీవంశంలో మొగవాళ్ళెవరయినా చదువు పూర్తి కాకుండానూ, ప్రయోజకత్వం లేకుండానూ వున్నారా యిప్పటి దాకా ?"

కొరడా దెబ్బలా తగిలిం దతని కీమాట.

కళ్ళు చీకట్లు కమ్మినట్టున్నూ అయింది.

"మీఅక్కలాగ గిల్లి-రక్కి-బరికి-యేడ్చి-దొర్లి-తమ పట్టు

నెగ్గించుకున్న ఆడబడుచు లెవరయినా వున్నారా మీవంశంలో యిదివరకి ?" అనిన్నీ అడిగిం దామె.

చెయ్యిపెట్టి కడుపు దేవేసి నట్టయిం దతనికి.

దీనికి సాయం "మీఅక్కతో వేగలేకుండా వున్నానోయ్" అంటూ తరుచు తన బావగారు గోలపెడుతూ వుండడం జ్ఞాపకం వచ్చిం దతనికి.

తన కొడుక్కి సుందరమ్మ నివ్వ నని భద్రమ్మ పేచీపెట్టి నప్పుడు భోజనం చేస్తూ చేస్తూ లేచి నుంచుని "నీకూతుర్ని నాకొడు కిస్తావా సరి, లేకపోతే యిదిగో నేనీ అంటచేత్తో రయిలెక్కి కాకినాడ వెళ్ళిపోతాను. నాతమ్ముడికి బిడ్డలు లే రనుకుంటాను. నాకు పుట్టిల్లు లే దనుకుంటాను. నాశన మయి పోయిం దనుకుంటాను. బుగ్గయిపోయిం దనుకుంటాను. నిండేట్లో కొట్టుకుపోయిం దనుకుంటాను" అంటూ తన అక్క చిందులు తొక్కడం కూడా జ్ఞాపకం వచ్చిం దతనికి.

నోరెత్తలేకపోయాడు.

అతని స్థితి కనిపెట్టి "మాట్టాడరేం ?" అన్న ట్లొకమాటు తల యెగరవేసుకుని మళ్ళీ అందుకుం దామె.

"మీ అమ్మ, అమ్మాయిని కాకినాడ వెళ్ళిపోదాం రమ్మం దిట విన్నారా ?"

"ఎందుకూ ?"

"వెధవకోడళ్ళున్నవాళ్ళు పనిమనుషులనూ వంటలక్కలనూ పెట్టుకోరుట కాదూ ?"

నిజానికి వితంతుపుత్రిక లున్నవాళ్లున్నూ చాలమంది అలా చేస్తూ వుండడం అతనికి తెలుసు

తన యింటో తన తల్లి పెత్తనమే సాగితే తన కూతురికిన్నీ అలాంటి గతే పట్టివుండు ననిన్నీ అతనికి తెలుసు.

కనక, కొంత అతిగా వుండినా—కొంత అయినా భద్రమ్మ తన తల్లి నెదిరించడం బాగానే వుం దనుకున్నా డతను.

కాని, అక్క మాట యేమయినా "బావగారిని కూడా తృణీకరించడమేనా ?" అంటూ అభిమానం తెచ్చుకున్నాడు.

తన కొడుకు పోయినప్పణ్ణుంచీ తప్పించుకు తిరుగుతున్నాడు; గాని రామబ్రహ్మనికి చిన్నతనం కావడంవల్ల మొన్నటిదాకా ఆయన ప్రాజాపత్నమే యెక్కడ.

తన తల్లికి లాగే తన బావగారికిన్నీ పరమవిధేయు డయి పెరిగా డతను.

సమయంవస్తే తల్లిమాట అయినా తీసేస్తాడుగాని బావగారి మాట అంటే చాలా గౌరవం అతనికి.

ఇది భద్రమ్మకి తెలుసు

నూటికి, తన ఆడబడుచు పెనిమిటినే తాను తూర్పార బడితే కొంతకాకపోతే కొంత అయినా తన భర్త క్రుద్ధు డవుతాడు.

కనక, మరోదారి తొక్కాలి.

తన అత్తగారిమొత్తుమీదనే నెగ్గుకువస్తూ వుండడం యీ మధ్యనే గ్రహించిం దామె.

కాగా "రామేశ్వరం ప్రయాణంకూడా తలపెట్టిం దన్నమా

ఓనా మీాఅమ్మ ?" అంటూ మళ్ళీ అందుకుం దామె, చురుగ్గా చూస్తూ.

పొడిచిన ట్టయిం దతని కీమాటతో.

"కాకినాడలో యెలాంటి ఆలోచనలు జరుగుతున్నాయో బోధపడుతోందా, కా స్తయినా ?"

"..............."

"ఆయెండుకట్టెని చూసుకుంటూ అయినా మనల్ని బతక నిచ్చేటట్టు లేదన్నమాటే కాదూ ?"

"అలా అందా మాఅమ్మ ?" అనడిగా డతను పక్కకి చూస్తూ.

"ఇలా చూడండీ."

"..............."

"వినపడిందా ?"

"..............."

"అమ్మాయి అబద్ధం చెప్పిం దనే మీానమ్మకం ?"

"నువ్వూ మాఅమ్మా వేసే యెత్తులు చూ స్తే రణకంపరం యెత్తిపోతోంది నాకు."

"ఏమిటీ ?"

"..............."

"ఏమన్నారూ ?"

"..............."

"నేనూ వేస్తున్నానా యెత్తులు ?"

"దీని పేరేమిటీ మరీ ?"

"ఇది యెత్తుకి పైయెత్తు వెయ్యడం కాదు, మీమాత్రృ దేవత వుద్దేశాలూ ప్రయత్నాలూ యేలినవారికి విన్నవించు కోడం."

"..............."

"ఏం, అమ్మాయిని విడిచిపెట్టేశారేం?"

"..............."

"అర్థాయుష్యపు కొంకనక్క మొగుణ్ణి కట్టిపెట్టిన మీకు సందేహం యేమిటి—దానిమీద కూడా వొక తుట్ట పడే సెయ్యండి."

"పోనీ, అమ్మాయి దాని కేం బదులు చెప్పింది?"

"దాన్నే అడగండి, మధ్య నే నెందుకూ చెప్పడం?"

౬

కతినవరకంలో వున్నట్టున్న అతని కిది మంచి అవకాశం అయింది.

వెంటనే బయలుదేరాడు, బుర్ర వంచుకుని.

కూతురి దగ్గిరికి వెడతా డనుకుని పక్కకి వొత్తిగిల్లిం దామె; కాని మేడమెట్లమీద అడుగు పెట్టా డతను.

"అలా యెక్కడి కండీ?"

"..............."

"మిమ్మల్నే."

"..............."

"నుంచోండి."

నిజంగా వురిమిం దామె.

నిలిచిపోయా డతను.

"వెనక్కి మళ్ళండి."

"...............…"

"దిగండి, మెట్లు."

"ఏం?"

"కాఫీవేళ అయింది."

"వోస్, ఇంతే గదా?"

తెల్లబోయిం దామె.

అప్పటి కప్పుడే మరో మెట్టెక్కా డతను.

"అయితే, నేనూ వస్తా పదండి."

"అదేమిటి?"

"నాకాళ్ళ దగ్గిరికి మాత్రం రాదా యేమిటి, నేను మేడ యెక్కి కూచుంటే కాఫీ?"

"మరి, తయారు చెయ్యడం——"

"మీా అమ్మచేత చేయించుకోండి."

"ఆ!"

"లేకపోతే మీా అమ్మాయిచేత చేయించుకోండి, నాకేం?"

"నువ్వేం చేస్తావ్?"

"ఇదిగో యిదీ."

"అఘోరించినట్టుంది."

"తప్పుతప్పు, నిక్షేపం లా వుంది."

"...............…"

"వోః! మీావంశానికి తగ్గ ట్టుంది"

"చూడూ."

"నేను చూడనండీ! అధీనం తప్పిన మీఅమ్మాయి వుండగా నాకేం చాకిరీ చేసేదాకా, మీ యింటో ?"

గుండెలు దూసుకుపోయా యతనికి.

ముచ్చెమటలు న్నూ పోశాయి.

వొణుకు న్నూ పట్టుకుంది.

"ఏ-మి-టి-యి-వా-ళ-యి-లా—"

"నే నెలాగా యిక అత్తవారి యింటికి వెళ్ళిపోవలసిందాన్నే కనక, వెళ్ళడానికి మంచిరోజులు కుదిరేదాకా మానాన్నారికి నేనే కాఫీ చేసి యిస్తా నంటూ—"

"చేతులు కాల్చుకుంటుందో యేమిటో పాపం!"

వల్లమాలిన ఆత్రం స్ఫురించిం దతని యీమాటలో.

"మరేమీ పరవా లేదు కంగారుపడకండి."

"ఏమన్నావ్ ?"

"నాకడుపున పుట్టింది కదా, ఆమాత్రం శిక్షా లేకుండా—"

"వోసి నీయిల్లు—"

"దాని ప్రాణాలకే వుచ్చు లొగ్గుతోంది మీ అమ్మ, చేతులు కాలడం అంతకంటే యెక్కువ కాదులెండి."

"ఈటెలతో పొడిచేస్తున్నావు నువ్వు నన్ను."

"ఏమిటీ ?"

"..............."

"నేనా ?"

తర్జనితో తనని నిర్దేశించుకుంటూ—తల యెగరవేసుకుంటూ ఇలా అడిగింది భద్రమ్మ, కళ్లు కూడా యెర్రజేసి.

"అవు" ననడానికీ సాహసించలేకపోయాడు "కా" దని తప్పూ దిద్దుకోలేకపోయా డతను.

పైగా, తోకతొక్కిన ఆ పురగాంగన యెదట నుంచోడం కష్టం అయిపోయిం దతనికి.

మొగం చాటువెయ్యడం వొక్కటే గతి యిక.

మరో మెట్టెక్కాడు, బుర్రవంచుకుని నీరసంగా.

"వెళ్ళకండి" అందామె.

సింహనాదం అన్నట్టుం దతని కిది.

కదల్లేకపోయాడు.

చూశాడు బెమురుతూనే.

"నువ్వు వచ్చేదాకా కదలకుండా నే నిక్కడే వుంటాను, మనం పైని వుంటా మని చెప్పయినా రా పాపం అమ్మాయికి."

"నా కవసరం లేదండీ."

"......వొట్టి కొయ్యా" అన్నా డతను, నిష్ఠురంగా చూస్తూ.

"ధన్యురాలిని. మీయింటో బతగ్గల నన్నమాటే నేనిక."

"జాలి అన్నది యేకోశాన అయినా—"

"మీకుంది మహా."

"ఉందో లేదో—"

"ఉంటే మీ అమ్మాయి వున్నచోటికే వెడతారు మీరు, దానికి తిప్పట యెందుకు తెచ్చిపెడతారూ?"

"..............."

"..............."

"అయితే పద."

ఇలా అంటూ కిందికి బయలుదేరా డతను.

"వస్తాను పదండి" అంటూ మీదికి బయలుదేరిం దామె.

"ఓహోయ్ ! నువ్వు రావా యేమిటి ?"

"నేను వో_ట్రి కొయ్యానుగా ?"

"నామాట విను."

"................"

"పదిమాట్లు చెప్పించుకోక దిగి రా."

చూసిచూసి "పడమటింటి వసారాలో వుంది మీ అమ్మాయి, నేను పాందాను తీసుకువస్తాను, మీరు నడుస్తూ వుండండి."

ఇలా అంది, గబగబా నాలుగు మెట్లెక్కే_సిం దామె.

8

అతను కూతురి దగ్గిరికే వెళతా డనుకుంది; గాని మరో మెట్టె క్కా_టప్పటికి తన పైటకొంగు దిగజారుతున్న ట్టయిం దామెకి.

చూసుకోగా, అది పట్టుకుని పైకే వస్తున్నా డతను, కొంటె చూపులు చూసుకుంటూ.

"మీ రెందుకూ పైకి ?" అంటూ కస్సుమం దామె, చకిత అయీ, నిలిచిపోయీని.

అప్పటి కప్పుడే ఆమె వున్న మెట్టుమీదికి వెళ్ళా డతను.

మరీ కొంటెచూపులు చూస్తూ ఎడమచెయ్యి ఆమె నడుము కునూ్నా చుట్టవేశాడు.

విడిపించుకోవా లంటే ఆమెకి సాధ్యం కాలేదు.

కాళ్ళు కిందిమెట్టుమీదికీ పైమెట్టుమీదికీ రాకపోకలు

చేస్తున్నా, ఆపెనగులాటలో, బుగ్గాబుగ్గా ఆనుకునేటంతగా హత్తుకుపోయారువారు.

"ఊహూ!...వల్లకాదు...నేనొప్పుకోనండీ...వదలండి... వినండి...అబ్బ మెట్లమీద కట్టకట్టుకుని...ఏమోనండీ .. అమ్మాయీ !"

జంకిపోయా డతను, దీంతో.

దాని కదే చెయ్యి సడలిపోయింది.

"తెలిసిందా ? ఇక వెళ్ళండి" అందామె, తల యెగరవేసు కుంటూ.

"పన్నెండేళ్ళ బాలాకుమారి లాగ నువ్వు ముద్దొస్తూ వుంటే—"

"అలాగేం ? అయితే యిరవై యేళ్ళనుంచి కాపరం చేస్తున్న మనమే—"

"ఇరవై యేళ్ళేమిటి ముప్ఫయేళ్ళు మాత్రం యేమిటి మొగుడికీ పెళ్ళానికీ—"

"మరి మొగుడు లేనివాళ్ళ మాట ?"

తెల్లపోయా డతను.

"బదులు చెప్పరేం ?"

"................"

"మాట రాదేం ?"

"మేడమీద చెబుతా."

"వస్తాను కిందికి పదండి, చెబుదురుగాని."

"బంగారు బొమ్మవు కాదూ ?"

గడ్డం పట్టుకున్నా డతనాశగా; కాని అతని చెయ్యి విరిచేసిం దామె, దురుసుగా.

"నాన్నా రండీ" అంటూ పిలుపు వినవచ్చిం దీస్థితిలో.

"అదిగో, పలకరేం?"

మొదట తెల్లబోయాడు; కాని యింకో పిలుపు వస్తే అప్పుడు చూసుకుందా మనుకున్నా డంతలో

"పోనీ, నువ్వెక్కడున్నావే అమ్మా ?" అంటూ మరో పిలుపు వచ్చింది.

"ఏం, నీపని కూడా అయిందా ?"

ఇలా అంటున్నట్టు పెదవులు బిగించుకుని తల యెగరవేసుకున్నా డతను.

"..............."

"మరి నువ్వయినా మాట్లాడవేం ?" అంటూ ముదలకించా డతను.

కథ యిలా అడ్డం తిరగడం చూసి, గిరుక్కున మళ్ళీ కిందికి బయలుదేరిం దామె, దేనికీ బదులు చెప్పకుండా.

"మేడమీద పని వుందన్నావు, మరి ?"

అప్పటి కప్పుడే మెట్ల పక్కని వున్న ద్వారం దాటి హాల్లో అడుగు పెట్టిం దామె.

"ఒక్కపూట తాంబూలం ఆలస్యం అయితే యేమీ మిగిలిపోదు" అంటూ ముందుకిన్నీ వెళ్ళిపోయిం దాబిగిని.

"నాకూ దిగడిపోదు" అంటూ అతనూ బయలుదేరా డామె వెనకనే.

౮

జంకుతూనే వచ్చాడు కృష్ణశాస్త్రి, ముసలమ్మని తలుకుచుంటూ.

అందుకు తగ్గట్టు హాల్లోనే సాక్షాత్కరించిం దామె.

ఇక్కడికి నాలుగు దినాలనుంచి ప్రయత్నం, గిల్లి కజ్జా పెంచా లని ఆమె.

అతనే తప్పించుకు తిరుగుతున్నాడు, మెళుకువగా.

దినాలు గడిచిన కొద్ది ఆపట్టుదల మెక్కు వయిపోతోం దామెకి.

అతని రూపూ రేఖా చూడనక్కరలేదు, తలుచుకుంటేనే రోషం వస్తోం దామెకి.

నిద్రాహారాలు తప్పిపోతున్నాయి.

శాస్త్రి కిది తెలుసు.

అతనికీ ఎక్కు వవుతోంది పట్టుదల.

అయితే, అసలే కార్యవాది అతను.

నలుగురితోనూ మంచిగా వుండి నాలుగు డబ్బులు సంపాదించుకోవా లన్న దీక్షతో వున్నా డతను.

లేకపోతేనా అతనే కజ్జా పెట్టుకుని వుండును, మొదట.

పైగా,—సుందరి తెలివితేటలు చకితుణ్ణి చేస్తున్నాయి.

ఆమె చూపులు మధురభావనలు రేపెడుతున్నాయి

భద్రమ్మ కనపరుస్తూ వున్న గౌరవాదరాలు ఆశాజనకాలుగా వున్నాయి.

అంచేత కూడా చాలా ఓరిమి చూపిస్తున్నా డతను.

"ఇది నిర్లక్ష్యమా, చేతకానితనమా ?" అని వెంకుసోదెమ్మ జిజ్ఞాస.

ఏమయినా ఫలితం వొకటే—సహించలేకపోతోం దావిడ.

మరేమిటీ చెయ్యడం?

తాను పరమవిధేయు డనుకుంటున్న తన కొడుకు తనకి లాగే భద్రమ్మకిన్నీ పరమవిధేయుడే, స్పష్టం అయిపోయిం దిప్పు డావిడకి.

నిన్నటిదాకా కుక్కిన పేనయి వుండిన కోడలు కొరకరాని కొయ్య అయిపోయింది, క్షణంలో.

పోనీ అంటే,—మనమరాలు—తన దౌహిత్రుని పెళ్లాం—తన కూతురి కోడలు తను బతికివున్నట్టు చూడ్డంలేదు.

పాటి ముసలమ్మలున్నూ "ఇదేం పోయేకాలమే" అంటూ వుండేవారు నిన్నటిదాకా; కాని యిప్పుడు "కాలం యిలా మండిపోతోంది. మనం బతికివుండినా చచ్చినవాళ్ళలోనే జమ. నీపెత్తనం సాగనప్పుడు, పువ్వు లమ్మిన వూళ్లో కట్టె లమ్మడం యెందుకూ? కాకపోయినా, చెవులారా వింటూ కళ్లారా చూస్తూ యిలా కుళ్లిపోడం కంటే యేమాత్రమో పిల్లిపిల్లని జాగ్రత్తచేసుకునే వున్నావు కదా, నెత్తిమీద కూడా పెట్టు కుంటుందీ గదా నీకూతురు, పోనీ, కాకినాడే వెళ్ళిపోతే యేం?" అంటూ సరాలు కుంగదీసేస్తున్నారు.

నిజమే; కాని "అధీనం తప్పినవాళ్ళకి దేవుడు రాసిపెట్టిన సైనుపంచెలు కాకపోతే మానె, సుందరమ్మచేత చివరికి గ్లాస్గో మల్లు పంచె లయినా కట్టించి మరీ వెడదాం" మని చూస్తోం దావిడ.

అందుకోసం క్షణాలు లెక్కపెడుతూ ముళ్ళమీద వుంటోంది

ఆలోచనమీద ఆలోచన చేస్తోంది.

ఎత్తుమీద ఎత్తు వేస్తోంది.

కుట్రమీద కుట్ర పన్నుతోంది.

"మాలకూడదు" బలిసిపోతున్నా వోపికపట్టుకునిన్నీ వస్తోంది.

అయితే, తా ననుకున్న పని జరగా లంటే ముందు కృష్ణశాస్త్రికి వుద్వాసన చెప్పాలి.

వొట్టి వుద్వాసన చెబితే చాలదు, ప్రాయశ్చిత్తం కూడా చెయ్యాలి.

గుమ్మమే దొక్కనివ్వకుండా వీధిలోవాణ్ణి వీధిలోనుంచే పంపెయ్యాలి.

ఎప్పటి కయినా తానే చెయ్యాలి కూడా ఆపని.

సుఖసుఖాల అయే పని కాదు.

కోడ లిందు కిష్టపడుతుంది.

మనమరా లెదురుకుంటుంది.

ఇక కొడుకా "వాజమ్మ" రగడ ప్రారంభం అయితే యింటోనే వుండలే డావేళకి.

అయితే, తన కిది సాధ్య మేనా ?

పరకాయించుకుం దామె.

సాధించా లనుకుంది.

"సాధించితీరా" లనుకుంది.

మరి దారి ?

ఆలోచించసాగింది.

ఆలోచిస్తూ, హాల్లో, కవాచీబల్లమీద కూచునివుం దామె, యీచూపుతో.

౯

సరిగా యిలాంటి సమయాన వచ్చాడు కృష్ణశాస్త్రి.

ముసలమ్మ యేడుస్తున్నందు కన్నట్టు పట్టంచుల పంచె కట్టుకునే వున్నా డతను.

పట్టు షర్టే తొడుక్కునీ వున్నాడు.

నోట తమలం వుంది.

బట్టలు ఘుమఘుమలాడుతున్నాయి.

మెడలో, సేలం పట్టుకండువా మడత తావళంవతుగా మిలమిల్లాడుతోంది.

అతని వర్చస్సు చకచ్చకితం అవుతోంది, ఆవేషంతో.

ముసలమ్మకి కళ్ళు కుట్టాయి, ఆరూపం చూడగా.

తుమ్మల్లో పొద్దుగూకిన ట్టయిపోయిం దామె, మొగం, దాంతో.

అది గుర్తించా డతను.

"ఏదో తలుచుకుంది మళ్ళీ" అనిన్నీ పసికట్టాడు; కాని నిశ్చలంగా గుమ్మం యెక్కాడు, మొగం వంచుకుని.

ముసలమ్మ అనుకోని పన్ని వేశం అది.

అతను నిర్లక్ష్యంగా వస్తా డనుకుం దామె.

విర్రవీగుతూ దురుసుగానున్నూ వస్తా డనుకుంది.

అందుకు తగ్గ ధోరణి వ్యూహించుకునిన్నీ వుంది, సిద్ధంగా.

కాని, యిది చూసి నిర్విణ్ణ అయింది.

పోనీ అంటే యిదీ ఆగ్రహాకారణమే అయిం దామెకి.

"ఇక మెత్తమెత్తగా చెబితే లాభం లే"దనుకుంది.

అయితే, మొగం వంచుకుని వున్నాడే కాని తనున్నా పట్టుదలగానే వున్నాడు.

"మన కీ అడ్డేమి" టనుకున్నా డతను.

"రామబ్రహ్మంగా రుండగా యీవిడ యెవరు రమ్మనడాని కయినా పొమ్మనడాని కయినా ?" అనుకున్నాడు.

అగత్యం అయితే "నీ కెక్కేమిటి ?" అనడిగెయ్యా లని గట్టిగా నిశ్చయించుకున్నాడు.

దానా దీనా యిద్దరి మనస్సులూ గుబగుబలాడిపోయాయి.

ఇద్దరి చూపులూ నిశితా లయిపోయాయి.

ఇద్దరికీ ఆవేశం హెచ్చిపోయింది.

ఇద్దరి కాళ్ళలోనూ మెరుపువేగం అంకితం అయింది.

వెంటనే, అడ్డంగా నుంచుని అతను హాల్లో అడుగు పెట్టకుండా చేదా మని గభీ మని గుమ్మంలో ఒక్క గంతు వేసిం దామె, ఇటు చూస్తూ.

ఆమె నేడిపిద్దా మని అంతకంటే పెద్ద అంగవేసి గుమ్మం దాటేశా డంతకి ముందే అతను, అటు చూస్తూ.

కాని చిన్నతనం.

ప్రతిభ వుండే కాని అనుభవం చాలదు.

కాగా "ఇంకేం చేస్తా" వన్నట్టు డెకాయిస్తూ చూశా డతను, ఠీవిగా నుంచుని.

"ఇలా వచ్చావా ?" అనుకుం దామె.

"తొందరపడకోయ్" అనిన్నీ అనుకుంది.

మెరు పయిపోయింది, నిజంగా.

వెళ్ళి, మండువా హాల్లో నున్న ద్వారాని కడ్డంగా నుంచుంది, మరో అంగలో వెళ్ళి.

"ఇంకేం చేస్తా" వన్నట్టున్నా చూసింది, కనుబొమ్మ లెగర వేసుకుంటూ.

అప్పటికి తెలిసింది కృష్ణశాస్త్రికి, విజయం తనది కాదని.

"అరే" అనుకున్నాడు, నాలుక కరుచుకుంటూ

ఆబిగిని బిగిని తానా గుమ్మం దాటెయ్య నందు కెంతో పీసుకున్నాడు.

"ఏమిటీ దారి?" అంటూ ఆలోచన ప్రారంభించాడు. చివరికి.

అప్పటి కప్పుడే పతకం మార్చి మెల్లిగా అందుకుంది ముస లమ్మ, అమాయికత్వం నటిస్తూ.

"ఆడపిల్లల కే గాని మొగపిల్లలకు చదువు చెప్పలేవా యేమి టబ్బాయీ నువ్వు?"

"ఏం, చెప్పలే కేం?"

"................"

"దానికీ దీనికీ భేదం యేమిటీ?"

"ఏమో, చదు వంటే యేమిటో నాకేం తెలుసునా, యేడుసునా?"

"అది నిజమే, మరి అలా అడిగా రేం?"

"తెలుసుకుందా మని."

"మీరు ఆడవాళ్ళకీ మొగవాళ్ళకీ గూడా వండి వడ్డించ గలరు, కాదూ?"

"అయితే?"

"అలాంటిదే యిదీని."

"ఊహూ."

"డబ్బైవ రిస్తే వారి కందరికీ చెబుతాను నేను."

"అలాగా?"

"చదువుకావలసినవాళ్లు కూడా ఇలాంటి భేదం చూసుకో రెవరూ."

"..............."

"యాభై య్యేళ్ళ యిల్లాలు, డాక్టరు పేరిశాస్త్రిగారి కూతురు జగదాంబగారు సవ్యాఖ్యానంగా రామాయణం చదువుకుంటు న్నారు నాదగ్గిర."

"ఆ!"

"మీాయింటి వెనకనే వున్న తారకావధానులుగారి కూతురికి మనుచరిత్ర పాఠం చెబుతున్నా నిప్పుడు, తెలుసా?"

"ఏమో, మాకాలంలో యెవరూ యెరుగరులే యిలాంటివి."

"ఈకాలంలో యెరగనివారు లేరులెం డీలాంటివి."

ఇది యెద్దేవా అని గుర్తించేసిం దామె

తానూ దండకం విడేద్దా మనిన్నీ నిశ్చయించుకుంది

ఏక్కణ్ణుంచీ అందుకోడం?" అనిమాత్రం చూసుకుంటోంది.

మాట కూడా నాలుక చివరికి తెచ్చుకుంది; కాని ఉండుండి "చదువుకోకపోయినా, మీాకాలపు ఆడవాళ్ళలో కూడా చదు వుల విలవలు తెలిసినవారు చాలామందే వున్నా రండీ, అమ్మమ్మ గారూ" అన్నా డతను కొంటెగా చూస్తూ.

ఇక్కడ మీట నొక్కితే దీపం వెలిగి అక్కడ గప్పు మంటుంది బల్బు.

అతనీ మాట అన్నాడు మెల్లిగా, ఆమెకి కోపం వచ్చేసింది, చర్రున.

అగ్గిమీది గుగ్గిలమున్నూ అయిపోయి "చాల్లే నేర్చుకు పోయావ్, నే నమ్మమ్మనా నీకు ?" అంటూ కస్సు మంది, వెంటనే.

గతుక్కు మన్నాడు కృష్ణశాస్త్రి; కాని సంగతి అతని కర్థం అయిపోయింది.

బుద్ధి చమత్కృతమున్నూ అయింది.

"ఎందు కవుతారూ ?" అని యెదు రడిగాడు, ముంగోప మున్నూ నటిస్తూ.

"మ రెందుకు పిలిచా వలాగ ?"

"మాఅమ్మమ్మ వయస్సులో వున్నారు మీరు, దినమ్మా యింటో ఆవిణ్ణి పిలిచే అలవా టుండి, అలా వచ్చేసింది, మాట."

"పోనీ, నాయనమ్మా అనలేవ్రూ ?"

"అలా మాత్రం యెందు కనాలీ ?"

"ఎందు కనాలా ?"

"అవు నెందు కనాలీ ? మానాయనగారిని మాత్రం కని పెంచేశారా యేమిటి మీరు, మహా ?"

"..............."

"మానాయనమ్మ యజ్ఞంచేసింది. ఎన్నోమాట్లు వాల్మీకి రామాయణం పురాణం చెప్పింది. కాశీవెళ్ళింది. ఒక్క బ్రాహ్మడి

కయినా హస్తోదకం యివ్వకుండా పచ్చిమంచినీళ్ళయినా పుచ్చు కునీన్నీ యెరగ దెన్నడూ, తెలుసా ?"

"అసలు, నన్ను వరసపెట్టి యెందుకూ పిలవడం ?"

"వరసపెట్టకుండా మాత్రం మిమ్మల్ని పిలవ్వాలపిన అగత్యం యేమిటీ నాకు ?"

"మరెందుకు పిలిచావ్ ?"

"మీా రెందుకు పిలిచారూ మొదట నన్ను ?"

"అబ్బాయీ అన్నాను, తప్పా ?"

"అందుకే అమ్మమ్మగారూ అన్నాను, తెలుసా ?"

తెల్లపోయిం దామె.

మిడుతూ మిడుతూ చూస్తూ వుండిపోయింది, అయ్యో అయ్యో అంటున్నట్టు బోసినో రప్పళించుకుంటూ.

ఈసందుబాట్లో, ఆమెని తప్పించుకుని మండువాలోకి చూడ్డా నికి కొంచెం పక్కగా జరిగా డతను, ముందు.

సుందరీ అంటూ గట్టిగా పిలిచాడు, మోర యెత్తుకుని తరవాత.

ఆపిలుపులో చనువూ, అంతకంటే యెక్కువగా ప్రేమా మరేమిటో కూడా ధ్వనించా యామెకి.

బిక్కమొగం వేసుకుని కిష్టప్ప యెదురుగా నుంచున్నట్టయిం దామెకి, దీంతో.

అభిమానమూ, రోషమూ, క్రోధమూ గుంజేశా యామెని.

"అమ్మాయిగారూ !" అంటూ రుంజుకుంది, దాంతో.

బదులు చెప్పలే దతను.

అటయినా చూడలేదు.

"మాట్లాడవేం?" అందామె, వ్యోణికిపోతూ.

"..............."

"నిన్నే వినపడదూ?"

"..............."

"చెవులు కొరికేశారా భామలు?"

తుళ్ళిపడ్డా డీమాటమీద అతను.

అరికాలి మంట నెత్తికి వచ్చింది.

కాని, అంత రోషంలోనూ కూడా బుద్ధి చమత్కృతం అయింది.

దానికి సాయం కొంటెతనమున్నూ వచ్చింది.

"సుందరీ" అంటూ మళ్ళీ పిలిచాడు వెంటనే అంతకంటే ప్రేమ స్ఫురింపచేస్తూ.

గుండెల్లో పొడిచిన ట్టయిం దామెకి, దాంతో.

"అంతకంటే నోరు తిరగదూ నీకూ?"

"..............."

"ఎక్కడ నేర్చుకువచ్చా వీపిలుపు?"

"..............."

"నాలుకా తాటిపట్టా నీది?"

మాట పడలేక అతనూ, బదులు మాట లేక ఆమే కూడా అగ్గయిపోయారు రప్పటికి.

అతను నిప్పులు కక్కుతూ చూడగా, గభీ మని లోపలికి వెళ్ళి ఫెడీ మని తలుపులు బిగించేసుం దామె, ధుమధుమలాడు కంటూ.

౧౦

ఏమిటీ చెయ్యడం?

లోపలికి వెళ్ళడానికి వీలు లేకపోవడమే కాదు, పిలు పయినా అందదు.

"వెళ్ళిపోదామా?" అనుకున్నా డతను, మొదట; కాని, "ఛా, అదేం పని?" అనిపించిం దంతలో

"ఇదివరలో అలా చెయ్యడమే తప్పయిపోయింది" అనుకున్నాడు, చూసిచూసి.

"ఏమయినా—యిదేమిటో తేల్చుకోవా" లనిన్నీ నిశ్చయించుకున్నాడు.

"ముసలిదాని కంటో కారం చల్లితీరా లివాళ" అనిన్నీ నిరుకు చేసుకున్నాడు.

అందు కుపాయం ఆలోచించుకుంటూ తలుపు దగ్గిరికి వెళ్లాడు.

సందుల్లోంచి చూడగా, పడమటింటిలో నుంచి మండువా హాల్లోకి వస్తోంది భద్రమ్మ, యెందుకో.

వెంటనే తలుపు కొట్టా డతను, మాట్టాడకుండా.

మళ్ళీ కొడదా మనుకుంటూ వుండగా తలుపు తెరుచుకుంది.

"మీరా?" అనడిగింది, భద్రమ్మ.

"నేనేనండి" అన్నాడు కృష్ణశాస్త్రి, వెనక్కి తగ్గి.

"ఎంతసే పయింది వచ్చి?"

"పావుగంట అయింది."

"పిలిచారా?"

"రెండుమాట్లు—"

"మీరు వచ్చాటప్పటికే తలుపు వేసివుందా ?"

"లేదండీ, నేను వచ్చాక గూడా చాలాసేపు తెరిచే వుంది."

"మొగం మాడిపోయినట్టుంది, ఏమయినా అందా మిమల్ని ?" అనడిగిం దామె యివతలికి వచ్చి, కంఠం నొక్కుకుని.

కాని కృష్ణశాస్త్రి మాత్రం గట్టిగానే అన్నాడు "అంటే మాత్రం యేమిటి లెండి. మీరేమీ పట్టించుకోనక్కరలేదు" అని.

"అస లెందు కనాలి ?"

"..............."

"నావాకట్లోకి మనిషి రావడం భయం, ఇక కళ్ళల్లో నిప్పులు పోసుకోడమే."

"..............."

"ఎన్నేళ్లు వస్తే యేమిటి సిగ్గూ బిడియమూ లేకపోయాక?"

"..............."

"పగ వున్నచోట అంటే ప్రేమ వున్నచోట తగులుతుంది, తెలుసుకోగలిగితే."

చాలా గట్టిగా—ఝూంకారంగా అం దీమాటలు మండువా లోకి చూస్తూ, భద్రమ్మ.

దీనిమీద రగడ పెరుగుతుం దనుకున్నాడు కృష్ణశాస్త్రి

రగడకు బదులు సుందరి వచ్చింది పడమటింటోనుంచి "ఏమిటే అమ్మా, అదీ ?" అనడుగుతూ.

"ఏముందీ చెప్పడానికి ? మామూలు రోకటి పాటే. అయితే, కాఫీ యేమయినా మిగిల్చావా, అంతా—"

"ఉన్న దంతా అలాగే వుంది, నేనింకా పుచ్చుకోనే లేదు."

"అయితే, శాస్త్రులుగారికి—లోపలికి రండి నాయినా."

"..............."

"జరిగింది మరిచిపోండి, ఏల్నాటిశని మమ్మల్నింకా విడిచి పెట్టలేదు. అంతవరకూ మాతో పాటు మీకూ తప్పవు తిప్పలు."

"తిప్పల కేం గానీ—కృష్ణవేణమ్మగారి యింటో నేను కాఫీ పుచ్చుకునే—"

"మాయింటో కూడా పుచ్చుకుంటే గాని వీల్లేదు."

"నామాట—"

"నన్ను చంపుకుతిన్నట్టే పుచ్చుకోకపోతే, పదండి. పీట వెయ్యి తల్లీ ! ఎందుకూ, కాఫీ లయినాక మావాళ్ళ యింటికి వెళ్ళి దీనికి విరుగుడు చూసి రానూ, నిమిషంలో ?"

మాట్లాడకుండా ముందు సుందరీ కృష్ణశాస్త్రి పడమటింటోకి బయలుదేరారు.

తన గదిలోనుంచి తొంగిచూస్తూ ముసలావిడా, గబగబా పడమటింటోకి వెడుతూ భద్రమ్మా కొరకొర చూసుకున్నారు, తరవాత.

౧౧

మర్నాటి మధ్యాహ్నం రెండు గంటలవేళ, గింది పడకగదిలోంచి వస్తూ రామబ్రహ్మమూ, ఆగదిలోకే వెడుతూ భద్రమ్మా గుమ్మంలో తారసిల్లారు.

"ఎక్కడికో ప్రయాణం కామోసు" అంది భద్రమ్మ.

"అవును."

"మళ్ళీ గదిలోకి పదం డొకమాటు, తగవాత మెల్లాగా బయటికి వెళ్ళాలి."

"ఎక్కమాటేం పదిమాట్లు వస్తాను, పనేమిటీ?"

"ఇనప్పెట్టి తాళం తియ్యాలి."

ఉలిక్కిపడ్డాడతను.

అప్పుడే తాళం వేసి వస్తున్నాడు.

ఉన్నడబ్బు లెక్కపెట్టుకుని, బడ్జెట్టున్నూ నిర్ధారణ చేసుకుని యువతలికి వస్తున్నాడు.

మిగులే కనపడ్డందుకుత్సాహంగానూ వున్నాడు; గాని మళ్ళీ తాళం తియ్యడం వచ్చాటప్పటికి తెల్లపోయాడు.

"చూస్తారేం పదండి" అందామె

"ఎందుకేమిటీ?"

"డబ్బు కావాలి."

"ఏం చేస్తావ్ ?"

"అమ్మాయికి బట్టలు కొనాలి."

గుండెదడ తగ్గింది.

యాభై అరవై కంటె యెక్కువ తీసుకోదనుకున్నాడు; కాని యెందుకయినా మంచిదని "యేమాత్రం కావాలేమిటి?" అనడిగాడు.

"కావాలి."

"ఏమాత్రం——"

"పెట్టితియ్యండి, మీరు మిగిల్చిందెంతో చూడాలి, ముందు."

"............"

"తెల్లపోయి నుంచుంటే కాదు"

"............"

"అమ్మాయిచేత మల్లుపంచెలు కట్టిద్దా మని చూస్తోంది మీఅమ్మ, సాగనివ్వను నేను"

"............"

"ఇప్పటిదాకా వుప్పాడచీరలతో సరిపెడుతున్నాను, ఇక దక్షిణాది చీరలు కొంటాను, తెలిసిందా ?"

"లోకం..."

"కుల్లి కంపెత్తిపోతుంది, అంతేనా ?"

ఆమె దీక్ష అసాధారణం అని గుర్తించుకున్నా డతను.

"దీని కంతకీ కారణం ముసలావిడ" అనుకున్నాడు.

"ఆమె యేటి కీదుస్తూ వుండడంవల్లనే యీామె కోటి కీదుస్తోం" దని నిశ్చయించుకున్నాడు.

తనకి మాత్రం ప్రాజాపత్యం కనపడలే దతని కింటో.

ఇద్దరికీ తానే లోకువ.

పోనీ అంటే, ఆయిద్దరికీ జవాబు చెప్పవలసిన బాధ్యత మాత్రం తనది.

కష్టం తోచింది.

అభిమానమున్నూ వచ్చింది.

కాని స్వతంత్రిద్దా మంటే సంసారభారం అంతా మీాద వేసు కోవాలి, మరి.

క్లబ్బుకి వెళ్లడం మానుకోవాలి, తరుచు.

నిజమే; కాని "ఆపని చేస్తే యిక జీవితంలో యేం వుందీ ?" అనిపించింది.

చూసిన్పూరుకున్నాడు, చివరికి.

"పదండి" అందామె, చురుగ్గా చూస్తూ.

"............"

"తొరగా తెమల్పాలండీ"

"మరోమాటు—"

"వల్లకాదు"

"నామాట విను"

"తాళం తీస్తారా తియ్యారా ?"

"వారం రోజుల్లో నేను చెన్నపట్నం—"

"వల్లకాదు"

"ఏమిటి వల్లకానిది" అనిపించిందతనికి.

దేశదేశాలనుంచీ ఖండఖండాలనుంచీ టెన్నిస్ ఆటగాళ్లు వస్తున్నారు, వాళ్లని చూడకపోతే జన్మ యెందుకూ ?"

"తన ఆట కూడా వాళ్లకి చూపించాలెలాగో వొకలాగు లేకపోతే—"

వొణికిపోయాడతను.

"నడవండి, నడవండి. ఇవాళ అమ్మాయికి కొత్తబట్టలు కట్టబెట్టితీరాలి. నాలుగ్గంటలవేళ కట్టుకోడానికి ముహూర్తం స్థిరపరిచివెళ్లారు వెంకటావధానులుగారు, తెమలాలి"

"............"

"అమ్మాయీ నేనూ బజారుకు వెళ్లిరావడానికి జట్కా కూడా తీసుకురావాలి మీారు, చూస్తే కాదు"

ఇలా అంటూ రెండు జబ్బలూ పట్టుకుని ఇటున్నవాణ్ణి అటు తిప్పిం దామె, ముందు.

ఎడమచేత్తో పాదిని పట్టుకుని రెండడుగులున్నా వేయించింది, తరవాత.

విధిలేక బయలుదేరా డతను; కాని పెట్టెదగ్గిరికి వెళ్లాక మళ్లీ స్థాణువులాగ నిలిచిపోయాడు, నీరసంగా చూస్తూ.

"కానివ్వండి" అందామె, పెట్టె చూపిస్తూ.

"కానివ్వడాని కభ్యంతరంలేదు. అయితే, అయిదువందల పైచిలుకే వుంది, ప్రస్తుతం"

"చాలు, [అరోధి"

"చాలు నంటే మరి నామాట ?"

"అంటే ?"

"ఇప్పటి కొక్క వంద పుచ్చుకో"

"చాలదు"

"సద్దుకో, పదకొండు వందలు చెరుకుతోట కిస్తూ, పదిహేనువందలు మిరపతోట కిస్తూ, రెండువేలు మామిడితోట కిస్తూ మళ్లీ వారం——"

"వారం కాదు, వొక్క దినం——వొక్కపూట——వొక్క గంట కూడా ఆగడానికి వీల్లేదు, నా కిప్పుడే కావాలి, పూర్తిగా"

"ఎందుకు చెప్పానో——"

"నే నెందుకు చెబుతున్నానో——"

"నామాట బొత్తిగా కొట్టెయ్యకు. నాకూ బాధ్యత వుంది యేకొంచెమో——"

"ఈ వుపోద్ఘాతం అంతా గేమిటండీ?"

"నాకూ కావాలి డబ్బిప్పుడు"

"ఎందుకో ?"

"............"

"రహస్యమా ?"

"............"

"మీఅమ్మని కాశీ పంపుతారా ?"

"............"

"టెన్నిస్ బాటు కొంటారా, వున్నవి రెండూ చాలక ?"

"............"

"సమాజంవాళ్ళకి టీపార్టీ ___"

"అబ్బ, చెప్పేదాకా చంపుతావు నువ్వు"

"మొదటే మీరు చెప్పేస్తే___"

"మూడువందల యాభై రూపాయ లిమ్మని కొడుకుని పంపించింది మాఅక్క—"

"ఓహో !"

"............"

"అందుకా దీక్షితులు రాక ?"

"............"

"నాకు తెలియకుండా ___"

"చేబదు లివ్వడానికి భయ మెందుకూ ?"

"చేబదు లంటే పద్దూ నోటూ అక్కర్లేకుండా వారం పది దినాల్లో మళ్లీ యిచ్చేసే బాకీ కంటారు"

"అవును. నాలుగు దినాల్లోనే పంపేస్తుందిట, మాఅక్క ?"

"ఆ నాలుగురోజులూ అరువు దొరకదటనా ?"

"............"

"నెలకి రెండువేలు సంపాదించే కాకినాడ ప్లీడరుగారి యజమానురాలికి రాజమహేంద్రవరంలో—మీదగ్గిర తప్ప చేబదులు పుట్టదా ?"

"............"

"ఏమన్నా రింతకూ మీరు ?"

"సరే" అన్నాను.

"అంటారు మీరు, సందేహమా ?"

"................"

"మెడలు వంచి మీఅమ్మ అనిపిస్తుంది, నాకు తెలుసు"

"................"

"మొన్నటి దాకా కొంప దోచారు, చాల దటనా ?"

"................"

"నాలుగు మాసాల కిందట వెయ్యిరూపాయిలు చేబదులు తేలేకపోయారు మీరు వారి దగ్గిరనుంచి—"

"ఏమయితేం, యిప్పటికి—"

"పనికిరా దండీ"

చూసిచూసి, తన అసమ్మతి నిట్టూర్పు రూపంగా ఉద్ఘాటించి, పెట్టె తెరిచి పక్కగా నుంచున్నా డతను.

తివాసీ పెట్టె దగ్గిరికి లాక్కుని కూచుంది, భద్రమ్మ.

సొరుగు లాగింది.

వందది వొకటి, కొన్ని పదులు, కొన్ని అయిదులూగా వున్న నోట్లకట్ట అందుకుంది

"ఈ రెండు వందలూ అమ్మాయి బట్టలకు. ఈనలభయ్యో శాస్త్రిలుగారికి రెణ్ణెల్ల జీతం. అమ్మాయి పరీక్షలో నెగ్గింది కనక, ఈనూటపదహారూ ఆయనకు బహుమానం, ఈపాతికా నాదగ్గిర వుండాలి, చిల్లరఖర్చులకు. ఈనూరూ, ఎందుకయినా అవసరం కావచ్చు, అమ్మాయి దగ్గిర వుంటాయి. ఈపాతికా శాస్త్రిలుగారికి జామూరు—"

"............"

"మిగిలినవి—"

"ఇక డెబ్భయి మిగిల్చావు"

"మరి సంసారమో ? నేతిమనిషీ నూనె మనిషీ గోలపెట్టే స్తున్నారు. పాలవాడు కాళ్లావేళ్లా పడుతున్నాడు, యాభై రూపాయలు అడ్వాన్సు కావా లంటూ. కాఫీగింజలు తేవాలి పంచదార చిటికె డయినా లేదు పొద్దుటికి—"

"కిరాణాకొట్టు మనిషిని రేపు పొద్దుట రమ్మన్నావు కదా మరి ?"

"మీరు మరో రోజున రమ్మనండి, మించిపోయిం దేముందీ?"

"మర్యాద అక్కర్లేదు"

"కావాలి కనకనే మరోనా డివ్వడం"

"కాస్త భాగ్యానికి రెండుమాట్లు తిప్పడం—"

"మీఅక్కకి తప్ప మరెవరి కిచ్చారండీ, అడిగిన వెంటనే మీరు ?"

"............"

"మీ అక్కకి సమర్పించుకోడం కోసం అమ్మాయికి లేదన్నారు మీరు, మళ్లీ రమ్మనడం అలాంటిది కాదుగా ?"

"............"

"అలా చూస్తూ నుంచుంటే కాదు, తాళం వేసెయ్యండి"

"ఇక తాళం వేసినా వొకటే, వెయ్యకపోయినా వొకటే"

"అలా చేశారు మీరు"

"అదేమిటి ?"

"మొన్న మీ పెద్ద మేనల్లుడు వచ్చాడు, అత నెంత పట్టుకు వెళ్లాడో ?"

"ఆ, ఆ"

"లేవండి లేవండి, మేము బయలుదేరాటప్పటికి జట్కా తీసుకు రావాలి మీరు"

"............"

"అలా నుంచుంటే ముహూర్తం దాటిపోతుంది, కదలండి"

"............"

"నేనూ అమ్మాయీ బజారునుంచి వచ్చేదాకా మీరింటో వుండాలి సుమండీ, తరవాతే క్లబ్బుకి వెళ్లడం"

౧౨

కొట్టేసిన పాములాగ పడకకుర్చీలో వాలి వున్నాడు రామబ్రహ్మం, కింది పడకగది వసారాలో.

అతని మొగ మంతా అతిజటిలంగా అలుముకుని వుంది, వైరాగ్యం.

నిజానికి, కేవలమూ వైరాగ్యమూ కాదది—దెబ్బతిన్న సిగ్గు, చేతకాని దైన్యం, స్వతంత్రించలేని అభిమానం—ఏమి టేమిటో మిళితం అయి వుం దది.

చేతి కందేటట్టున్న గులాబీపువ్వులమీద ఎగిరెగిరి వాలు తున్నాయి, గండుతుమ్మెదలు.

వసారాదూలంమీద గూడుకట్టుకుంటూ కిచకిచలాడు తున్నాయి, పొట్టిపిచికలు.

ఒకవైపునుంచి నెమిలికేకలూ, మరోవైపునుంచి కోకిల కుహూకూజితాలూ, యెదటి మేడమీదినుంచి ఆగిఆగి వీణా నినాదమూ వినవస్తున్నాయి.

అయినా చలనం లేకుండా పడివున్నా డతను.

మొగాన యీగ వాత్తే—వాలి, తిష్ఠవేసి, పొటుక్కున పొడిస్తే విదలించుకుంటున్నా డతను, వులిక్కిపడి, అంతే.

"నాన్నారండీ" అంటూ చక్కావచ్చింది, సుందరమ్మ ఈ స్థితిలో. ఉలిక్కిపడ్డా డతను.

చూడగా, కళ్లు జిగజిగలాడిపోయాయి.

కూతురి సౌందర్యం అంత స్ఫుటంగా చూడలే దత నెప్పుడూ.

కాని, కళ్లు చెమ్మగిల్లాయి జిగాలుమనడం తడువుగా.

మాట్లాడలేకపోయాడు.

కదలనూ లేకపోయాడు.

"ఈచీర బాగుందా నాన్నారూ?" అంటూ యెదటికి వచ్చి నుంచుంది, సుందరమ్మ.

"నిక్షేపంలా వుంది. అయితే వెల—"

"నూట యాభై మూడున్నర"

"అంత వెలా చేస్తుంది. నీకు చక్కగా కుదిరింది కూడా"

"మరి, దణ్ణం పెట్టుకుంటాను, పాదా లివ్వండి నాన్నారూ"

కాళ్లు కిందికి వుంచి నిటాగ్గా కూచున్నా డతను, అప్రయత్నంగా.

రెండు చేతులా అతని పాదాలు ముట్టుకుని కళ్ల కద్దుకో సాగిం దామె.

అద్దుకుంటూనే వుండిపోయింది, కూడా.

"ఎంతసేపు తల్లీ! ఇక చాలమ్మా" అంటూ రెక్క పట్టుకుని ప్రేమతో లేవతీశా డతనే ఆమెని.

చూడగా, బాష్పప్లావితా లయి వున్నా యామె కళ్లు.

గుండెలు కొట్టుకున్నా యతనికి.

డగ్గుత్తిక కూడా పట్టుకుంది.

అయినా "నేనేం చెయ్యను తల్లీ? నాఆశ లన్నీ నిరాశ లయిపోయాయి. నేను దురదృష్టవంతుణ్ణి, పాపాత్ముణ్ణి. చేతులారా నీబతుకు పాడుచేశాను. నా కిక పుట్టగతులు లేవు. మేమింతే పెట్టిపుట్టాము. మా అమ్మవు కాదూ? ఊరుకోతల్లీ" అన్నాడు, సప్రయత్నంగా మాట తెచ్చుకుని చివరికి.

"వీరభద్రపురం వెడుతున్నాను, నాన్నారూ"

"ఎందుకు తల్లీ?"

"వాళ్ల జానకమ్మ కూతుర్ని తొట్టెలో పెడతా రివాళ"

చిన్నమ్మమ్మ వచ్చి "మరీమరీ రమ్మని చెప్పి వెళ్లిం దండీ"

"దీపాలు పెట్టేటప్పటికి వచ్చేస్తావా?"

"వీలుపడదు నాన్నారూ"

"అదేమమ్మా ?"

"............"

"పోనీ, మీ అమ్మ—"

"గాదుట"

"ఏం ?"

"ఆవిడ మనస్సు బాగాలేదు ట"

"చేతికి వచ్చినంతా డబ్బు పుచ్చుకునీ కూడా యిప్పుడిదే విటి ? అనుకున్నా డతను.

"ఏం వచ్చిందీ ?" అనిన్నీ అడిగాడు, కూతుర్ని.

"నాన్నమ్మా అమ్మా మాటా మాటా—"

"ఎందుకూ ?"

"అత్తయ్య కొడుకు డబ్బుకోసం వచ్చాడుట కాదూ ?"

"అవును......వస్తే ?

"నా కూతురికి పంపకుండా అడ్డుపడతావా ?" అంటూ ఆవిడా "నాకూతురికి లేకుండా చేద్దా మనుకున్నావా ?" అంటూ—"

"ఇప్పుడు చల్లారిపోయిందా ?"

"నాన్నమ్మ చంద్రమ్మత్తగారింటికి వెళ్లిపోయింది లెండి, ఆల్కాటుతోటకి"

"బతికాం" అన్నా డతను; కాని వచ్చాక తనతో యేమి రగడ పెంచుతుందో అని భయంగానే వుం డతనికి.

"జట్కా తెచ్చిపెట్టరూ నాన్నారూ"

"రానూ పోనూ——"

"పోనే, రాను వద్దండీ"

"అదేం ?"

"అక్కడ యెంతసేపుండాలో మరి"

"పిల్లని తొట్టెలో పెట్టడం భాగ్యానికి——"

"రానివ్వ రేమోనండీ"

"ఎందుకు రానివ్వరూ? వచ్చెయ్యి తల్లీ"

"ఏం, రాకపోతే యేమిటి నాన్నారూ?"

"నువ్వు బంతిలో లేకపోతే నాకు భోజనం——"

"అలవాటు చేసుకోండి నాన్నారూ"

"ఏం, అలా అంటున్నావేం తల్లీ?"

"నే నిక అత్తవారి యింటికి——"

"మాఅమ్మవు కాదూ? మాతల్లివి కాదూ? ఆమాట యెత్తకు. అది మరిచిపో కాకపోయినా, ముసలావిడ మాట కంత పట్టిం పెందుకు తల్లీ?"

"పట్టిం పేముందీ యిందులో? ఏమయినా, యెక్కడున్నా మీ అన్నమే——"

"అదేమిటి మళ్లీ?"

"కావలసినప్పు డల్లా యెవరినో పంపి యిక్కణ్ణుంచి——"

ఉలిక్కిపడ్డాడు రామబ్రహ్మం.

తన కొడుకు చచ్చిపోయిన నాలుగైదు సంవత్సరాల కొక్క యిప్పుడు మాత్రమే చేబదులుకోసం పంపించింది, తన అక్క.

ఇంతమాత్రానికే యిక్కడ యీరంధి యెందుకో అతని కర్థం కాలేదు.

సుందరమ్మ కూడా యిలా వుటంకించడం బొత్తిగా అర్థం కాలేదతనికి; కాని ఆలోచనలో మాత్రం పడ్డాడు, దీంతో.

"అక్కడ డబ్బెప్పు డగత్యం అవుతుందో యిక్కడ వుండి—"

"నన్నంత చేతకానివాణ్ణి కింద కట్టేశావా తల్లీ?" అన్నాడతను, మాట సగంలో అందుకుని.

ములుకులా గుచ్చుకుంది మరి, ఆమాట.

"ఇక్కడి డబ్బంతా ముసలావిడ కాకినాడ తరలించేస్తోందనుకుంటున్నారు వీళ్లు" అనుకున్నా డతను.

"ఎంత భ్రాంతి?" అనికూడా అనుకున్నాడు.

నవ్వు రాబోయింది; కాని "నీఅక్కకి యిావూళ్లో—నీదగ్గిర చేబదులు పుచ్చుకోవలసిన కర్మం యేమిటోయ్ మరి?" అని యెవరో అడుగుతున్నట్టయిం దతనికి.

"దీనిమీద నీతల్లి అందుకోడం మాత్రం యెందుకూ, యిందులో కుట్ర లేకపోతే?" అని కూడా మరెవరో అడుగుతున్నట్టయింది.

"నిజమా?" అనిపించింది.

అది ఆలోచన రేపెట్టింది.

నెలకి రెండువేలకు పైగా సంపాదిస్తాడు, తన అక్క మొగుడు.

ఒక పల్లెటూరి ఆయుకట్టులో సగం భూమి కూడా కొనేశాడు, వరసపెట్టి.

పైగా, పజిల్సులో కూడా డబ్బు కొట్టేస్తూ వుంటాడు, తరుచు.

ఇంతా చేసి వచ్చిందంతా అతను తన అక్క చేతిలో పోసేస్తాడు; కాని తన కని ప్రత్యేకంగా వొక పెట్టె అయినా లేదతనికి.

ఆమె యెందు కెంత ఖర్చు పెట్టినా అదేమి టనడు.

పోసి అంటే, లక్షలమీద లక్షలు గుట్టలు పెట్టేస్తోంది, తన అక్క.

"మరి అలాంటి మనిషికి చేబదులా ?"

"అందులోనూ నా దగ్గిరా ?"

"ఇదేదో పన్నాగంలా లేదూ ?"

"ముసలావిడే నడిపిస్తోందా యిదంతా ?"

ఇలాగ సందేహం మీద సందేహం బయలుదేరిం దతనికి, దాంతో.

ఆవిడ సుందరమ్మని "కాకినాడ వెళ్లిపోదాం ర" మ్మనడం జ్ఞాపకం వచ్చిం దతని కీపునాడిమీద.

"నాడబ్బుతోనే సైనుపంచెలు కొని చిట్టితల్లిచేత కట్టిస్తుందా అక్క ?" అనుకున్నా డీవ్యూహంతో.

వొణికిపోయాడు.

నిట్టూర్పు విడుస్తూ కళ్లు మూసుకున్నా డప్రయత్నంగా.

అదిగో అది కాకినాడలో తన బావగారి మేడపోర్టికో.

ఒంటెద్దుబండీ దింపి, రెక్క పట్టుకుని సుందరమ్మని లోపలికి తీసుకువెడుతోంది తన తల్లి, ఇటు తిరిగి కళ్లు చికిలించుకుంటూ.

దృశ్యం మారింది.

లోపల వంటింట పక్కగది.

మారుతాళంతో పెట్టి తెరిచి సుందరమ్మ జరీచీరలూ జాకెట్లూ తన మేనగోడళ్లు —పర్వతవర్ధనీ, రామలక్ష్మీ, సుభద్రా, వెంకసోదెమ్మా పట్టుకుపోతున్నారు, పదండి పదండి అంటూ వొకళ్లనొకళ్లు గెంటుకుంటూ.

మళ్లీ దృశ్యం మారింది.

"స్నానాలగదీ కోళాయీ మనకి సరిరావు" అంటూ నుయ్యో, నూతిమీాద చేదా చూపిస్తోంది సుందరమ్మకి, తన అక్క— అత్తగారు, ధుమధుములాడుతూ.

మళ్లీ మారింది దృశ్యం.

"ఎందుకు వచ్చారమ్మాయిగోరూ మీరీ నరకానికి? మీానాన్నగారికి బరువయిపోయారా మీారు? అనడుగుతోంది పనిమనిషి, బిక్కూ బిక్కూమంటూ నూతిచాటున కూచుని వొళ్లు తడుపుకుంటున్న సుందరమ్మని, అంట్లు తోముతూ తోముతూ, బెదిరి బెదిరి అటూ యిటూ చూస్తూ, కంఠం కూడా నొక్కుకుని, జాలిగా.

మళ్లీ మారిపోయింది, దృశ్యం.

"దాచుకోండి, దాచేసుకోండి" అని కూతుళ్ల నవతలికి పంపేసి వచ్చి, తడిబట్టతో వచ్చి తన పెట్టె చూసుకుని తెల్ల పోతున్న సుందరమ్మకి సరికొత్త కోరాసైనుపంచె అందిస్తోంది తన అక్క, వికటంగా నవ్వుతూ.

చీకటిహాల్లో ఫిలింరీలు తిరిగిపోతున్నట్టు ఈదృశ్యాలు కన పడ్డాయి, మూసుకున్న ఆకళ్ల కతనికి.

గుండెలు బద్దలాసిపోగా "ఇవ్వను ఇవ్వ" నంటూ మరీ వ్రూగిపోయా డతను, పడకకుర్చీ జవజవలాడేటట్టు.

"............"

"నాన్నమ్మ యిమ్మంటుందే అనుకో. అయితే, నాకు తెలి యదుటమ్మా ఆమాత్రం?"

"............"

"చేబదు లంటే మళ్లీ యిస్తుంది కదా అని నేను సరే అన్న మాట నిజమే, నాది బుద్ధితక్కువే, సందేహం లేదు"

"............"

"పోనీ, యిప్పుడే కాదు, మరెప్పుడూ కూడా చిన్నత్తయ్యా కొక్క దమ్మిడీ అయినా యివ్వను, సరా?"

ఇలా అడుగుతూ వుబ్బెత్తుగా లేచి కూచుని చెయ్యి పట్టు కున్నాడతను.

అప్పటికీ అతను వొణుకుతూనే వున్నాడు.

మాట కూడా గద్గదికమై వుంది.

"మీ డబ్బు మీ యిష్టంవచ్చినట్టు చేసుకుంటారు, నాకెం దుకు నాన్నారూ, అదంతా?

"అదేమిటమ్మా, నువ్వు కూడా—"

"నే నేమన్నాను నాన్నారూ? నా కేం కావా లండీ యింక? బతకడానికి గుప్పెడు మెతుకులే కరువయిపోతాయా నాకు?"

నెత్తిమీద పిడుగు పడ్డట్టయిం దతని కీమాటతో.

"మాఅమ్మవు కాదూ, యిక అలా అనకమ్మా కాకినాడ మాట మరిచిపో నువ్వు తప్ప మా కింకెవ రున్నారూ? నాన్న మ్మని నోరెత్తనివ్వ నిక చూసుకో. ఇనప్పెట్టి తాళాలు నీకే

యిచ్చేస్తాను పోనీ. నువ్వు చల్లగా వుండాలి గానీ——" అంటూ వొంగుతూ వెళ్లి, ఎడమచేత పొదివి పట్టుకుని కుడిచేత ఆమె గడ్డం పుణికాడతను.

"నేనేం తప్పుమాట అన్నా నని——"

"తప్పో వొప్పో——ఇక అది మరిచిపో. ఏం? దీపాలు పెట్టేటప్పటికి వస్తా నను. అని మరీ వెళ్లు"

"అక్కడి వీలు——"

"వీలంటే, మన యిష్టమే కాదుటమ్మా వెర్రితల్లీ! వచ్చెయ్యి ఏం?"

"వొంటరిగా కూచుని భోజనం చెయ్యడం నాకు మాత్రం—"

"ఇంకేం? అందుకే వచ్చెయ్య మంటున్నాను"

"అమ్మమ్మా తాతయ్యగారూ కూడా వస్తా రక్కడికి మరి. వోపట్టాన అమ్మమ్మ నన్ను వదలదు, నీకే తెలుసు"

"నామాటగా చెప్పి నువ్వు వచ్చెయ్యి"

"......ఏడున్నర లోపున నేను రాకపోతే మాత్రం——"

"ఏడున్నర కాదు, ఎనిమిదిన్నర దాకా చూస్తాను. తప్పకుండా రాఅమ్మా! ఇవాళ రెండో ఆటకి సినీమాకి వెడదాం"

"జానకమ్మ——"

"దాన్ని తీసుకుని నువ్వు సినీమాకే రా పోనీ. నే నక్కడే కని పెట్టుకుని వుంటాను"

"............"

"కళ్లు మూసుకుని నేనిక్కడెలాగో నాలుగు మెతుకులు నోట్లో వేసుకుని——"

"మీ రలా అంటే నాకక్కడ ముద్ద నోటికి పోతుందా నాన్నారూ ?"

"అందుకే గా వచ్చెయ్య మంటున్నానూ ?"

"..........."

"నేను మరీమరీ చెప్పా నని చెప్పు జానకితో గ్రేటాగార్బో నటించిన ఫిలిం, ఇవాళే మొదలు కూడానూ"

"ఆలస్యం——"

"అవు నవుతోంది మరి. జట్కా తీసుకురానా ?"

"తీసుకురండి"

"రానూ పోనూ——"

"వద్దండీ"

"నువ్వు భోజనానికి వచ్చే ప్రయత్నంలోనే వుండాలి సుమా! ......పోనీ, ఏడున్నరకి టెన్నిస్ కోర్టునుంచి నే నక్కడికే——"

"చాలా సంతోషిస్తుం దండీ చిన్నమ్మమ్మ"

"నాకూ చూడా లనే వుంది, జానకి కూతుర్ని"

"మరి, అమ్మ నిక్కడ వుంచేసి మీ రొక్కరే——"

"అవునమ్మాయ్, గట్టి చిక్కే"

"నన్నే కాదు, భోజనం చెయ్యకుండా మిమ్మల్ని——"

"అదీ నిజమే సరే, జట్కాకోసం వెడుతున్నాను"

తానుకూడా ఆమెతో పాటు జట్కా యెక్కా డతను.

"సోమాలమ్మ గుడివీధిని కాదు, బజారునుంచే పోనియ్యి, కూరల మార్కెట్టుదగ్గిర నేను దిగిపోతాను" అని జట్కామని షికి చెప్పి మరీ యెక్కా డతను.

అక్కడ బండి దిగుతూనూ దిగిన్నీ కూడా మళ్లీ చెప్పా డతను, తప్పకుండా వచ్చెయ్యా మని కూతురితో.

వస్తుం దని స్థిరపరుచుకుని ఇంతలో క్లబ్బు గాలి ముసురు కోగా, దర్జాగా టెన్నిస్ బాటు తిప్పుకుంటూ, కూని రాగం కూడా తీసుకుంటూ టవున్ హాలుకి వెళ్లిపోయా డతను.

౧3

"ఏం, యింకా కనిపెట్టుకునే వుంటారా, యిప్పు డయినా భోజ నానికి లేస్తారా ?" అనడిగింది, భద్రమ్మ వచ్చి.

పడకకుర్చీలో పడుకుని వున్నాడు రామబ్రహ్మం, హాల్లో.

మాటిమాటికీ వీధిగుమ్మం కేసి చూస్తున్నాడు, కూడా.

వీధిలో జట్కా-చప్పు డయితే "అదిగో వచ్చేసింది చిట్టితల్లి" అనుకుంటూ, నిట్టూర్గా కూచుంటూ, మళ్లీ మళ్లీ వాలిపోతూ సతమత మయిపోతున్నా డతను.

తనతల్లి భార్యా కజ్జా ఆడుకోడం—దాంతో, తన తల్లి అక్కా తన బిడ్డ ప్రాణాలు కుమ్ములు పన్నుతున్నట్టు తన కను మానం ఏర్పడ్డం—అది అంజనం అయి చేబదులు కోసం కోడుకుని పంపిన తన అక్క దుశ్చింత తనకి పూర్తిగా అవ గాహన కావడం—దీంతో తన యేకపుత్రికమీద మమకారం మమ్మరం అయిపోయివుం దతని కప్పుడు.

ఏది యేమయిపోయినా ఆమె కే అపాయమూ రాకుండా చూసుకోవా లన్న శ్రద్ధ కూడా పుట్టుకువచ్చి వుం దతనికి.

అంచేతనే ఆమెని చూడా లన్న యీతహాతహ.

కాక,—

ఎంతరాత్రయినా సరే, ఆమె వచ్చాక ఆమెని బంతిని కూచో పెట్టుకునే భోజనం చెయ్యాలని దీక్షపట్టాడతను.

సుందరి స్వయంగా అన్నం తినగలిగినప్పట్నుంచీ వుంది, అతనికీ యేకబంతి అలవాటు.

ఆమె బంతిలో లేనిపూట సగంసగమే అవుతుందతని భోజనం.

దీనికి సాయం, తల్లీ పెళ్లామూ సరిగా ఆసమయంలో కీచులాడుకోడం వల్ల మధ్యాహ్నం ఫలహారం సనిపడలేదతనికి.

కాగా, ఆకలి యెక్కువగానే వుంది, ఆందోళనకు సాయం.

దానా దీనా వొక్క ఆలోచనా నిలవడం లేదు, వొక్క నిశ్చయమూ రూపు కట్టడంలేదతనికి.

ఎటు చూసినా ముజిడుగా కనపడుతోందంతా.

అంచేత "యింకో అరగంట చూద్దాం" అన్నాడు.

"విూ యిష్టం" అంటూ గుమ్మం దాటింది భద్రమ్మ.

"అమ్మాయి రావడమే వస్తే తల్లితో కూచుని భోజనం చేస్తుందీపూటకి, నువ్వు లేవరాదూ నాయనా" అనడుగుతూ వెంకుపోదెమ్మ చక్కావచ్చింది, వుత్తరక్షణాన.

ఉలిక్కిపడ్డాడతను, ముందు.

మండిపోయాడు తరవాత.

మాట్టాడకూడదనుకున్నాడు; కాని "నీఫలహారం అయిందా ?" అనడిగాడు, నోరు జారి.

"ఆ"

"వెళ్లిపడుకో"

కదల్లేదామె.

అదే చిరాకు కలిగించగా "అక్కా కేం చెప్పి పంపావ్ ?" అనడిగింది.

"ఏం చెప్పి పంపితే నీకేం ?" అననా లని అతని వుద్దేశం; కాని "ఇప్పుడా సంగతి యెత్తకమ్మా" అంటూ వచ్చింది, మాట మళ్లీ.

"ఏం ?"

"వద్దన్నాను"

"ఏమ నడుగుతున్నాను"

చ్రుర మనిపించిం దీమాట.

వల్లమాలిన రోషం వచ్చేసింది, దాంతో.

ఎగిసిపడి లేచినుంచోవలసినవాడే; కాని నిటాగ్గా మాత్రం కూచున్నాడు, కుర్చీలో.

"కోడలితో తగువు లాడ్డం చాలలేదూ ?" అనేన్నీ అడి గాడు, కరుగ్గా.

"నే నేం తగువు లాడాను రా ?"

"ఇప్పు డిదేమిటి పోనీ ?"

"అక్క కేం చెప్పి పంపా వని అడిగితే తప్పా ?"

"అవి నీ కనవసరం అంటే వినపడదూ ?"

"అయ్యో, అయ్యో"

ఎంత గండ అయినా, మొగవాడు గట్టిగా నిలవదీస్తే చివరి కిదే ఆడదాని ధోరణి.

అది గుర్తించి "యిప్పు డయినా వెళ్లి పడుకో" అన్నా డతను, నిష్ఠురంగా.

అని మళ్లీ కుర్చీలో వాలాడు, యిక మాట్టాడన న్నట్టు.

ముసలమ్మకీ వచ్చింది రోషం, దీంతో.

"నీకు నీకూతు రెలాంటిదో నాకు నా కూతు రలాంటిది కాదుట్రా ?"

"అయితే ?"

"నీ పెనిమిటి బతికివున్నంత కాలమూ నీకూతురి మెక్కువ, యిప్పుడు నాకూతురి మెక్కువ, తెలుసా ?" అనుకుంది, తలుపు చాటున పొంచివుండిన భద్రమ్మ.

"మరి, తండ్రి ఆస్తిలో——" అంటూ అందుకుంది ముసలమ్మ.

"తండ్రిది కాదు, తాత ముత్తాతలది

"ఆ ?"

"మా నాయన కొత్త ఆస్తి యేమీ సంపాదించలేదు"

"ఉన్నది నిలిపాడు చాలదూ ?"

"స్వేచ్ఛగా తిన్నాడు. వాళ్లకి పెట్టాడు, పెట్టి తాళాలు నీ కిచ్చాడు, నువ్వేం చేసినా చూసి వూరుకున్నాడు, చాలదూ?"

"అలాగా ?"

"అప్పుడు నాయన అయితే, యిప్పుడు నేనూ పెత్తనదారుని, ఈఆస్తికి"

"ఆస్తి అంతా చిట్టితల్లిది, యిప్పటిమట్టుకి" అనుకుంది భద్రమ్మ, గుండెలమీద చెయ్యి వేసుకుని.

"బిడ్డ లంటే మొగబిడ్డలు——"

"మరి అక్కకి మాత్రం యేమి అధికారం వుందీ, పైతృకం మీాద ?"

"మహాబాగా అడిగారు" అనుకుంది భద్రమ్మ; కాని అత్త గారి మాటలో "నేను కనక మొగబిడ్డని కనగలిగాను, నీ పెళ్లాం కనగలిగిందా మరి ?" అన్న ధ్వని కనపడిం దామెకి.

చివుక్కు మంది మనస్సు.

అభిమానమున్నా ముంచుకువచ్చేసింది.

ఉడుకుమోత్తనం, రోషం, దుఃఖమూ కూడా వచ్చాయి వురికలు వేసుకుంటూ; కాని "ఆడపుట్టక కాదు నీది" అంటూ జలదరించుకుంది, చివరికి.

"పుట్టింటి ఆశ—" అటూ అందుకుంది ముసలమ్మ, యింతలో మళ్లీ.

"ఆశ కాదిది దోచుకుపోవా లన్న దుర్బుద్ధి" అనుకుంది భద్రమ్మ, పళ్లు పటపట్లాడించుకుంటూ.

"ఆశ కాదిది ద్రోహచింత" అన్నాడు రామబ్రహ్మం, అంతలో నిష్ఠురంగా.

"ఆ,ఆ, యేమన్నావూ ?" అంటూ కొయ్యాయిపోయింది ముసలమ్మ. కాని "ఎన్నాళ్లకి వినపడిందీ శుభమైన మాట" అనుకుంది భద్రమ్మ.

పొంగిస్నీ పోయింది, అనుకుని.

"ఎనిమిది న్నర కావస్తోంది, సినీమాకి వెళతా నన్నారు గదా లేవరాదూ, యింకా స్నానం కూడా చెయ్యాలి ?" అనడుగుతూ వెంటనే యెదటికిస్నీ వచ్చేసింది మళ్లీ, యేమీ యెరగనట్టు.

రగడ తప్పకపోతే అత్తగారిని "దులిపేద్దా" మనే వచ్చిం దామె.

వెంకాసోదెమ్మ కూడా పరిస్థితులు గుర్తించలేకపోలేదు.

వీలు తప్పితే "చలిగేదా" మనే నిశ్చయించుకుం దామె కూడా.

రామబ్రహ్మం మాత్రం తెల్లపోయాడు.

"ఏదో మూడుతుం దివాళ" అనిస్నీ అనుకున్నా డతను.

అంతే జరిగిందీ కూడా

"మమ్మల్ని మాట్టాడుకోనివ్వవ్వా ?"

"కొడుకుని భోజనం చెయ్యనివ్వవ్వా ?"

"తలుపుచాటున పొంచివుండీ——"

"వొంటరితనం కల్పించి మొదలు విరుద్దా మని——"

"ఏదో మందు పెట్టి నా కొడుకు మనస్సు విరిచేసి——"

"నాబిడ్డ గొంతుకోసి——వున్నదంతా కాకినాడ తరలిదా మని——"

"ఏముం దిక్కడ ?"

"ఏముండనిచ్చావు నువ్వు ?"

"ఆ పాలు ముద్దచేశాను, కడుపు కట్టి పెట్టుకని."

"అదంతా కాకినాడ దాటించా వెప్పటి కప్పుడు."

"నాకూతురి సన్నవాళ్లు పురుగులోడీ——"

"నన్నన్నవాళ్లు ఫెడీ మని——"

"ఊరుకుంటారా లేదా ?" అంటూ వురిమాడు రామ బ్రహ్మం, అప్పటికి మాట తెచ్చుకుని, యెగిసిపడి లేచి నుంచునిని.

భద్రమ్మ వెనక్కి తగ్గింది, అత్తగారిమీద మాత్రం నిప్పులు కక్కుతూ; కాని "పెళ్లాన్ని వంచుకోలేనివాడవు నన్నాజ్ఞ పెట్ట చూస్తా వేమిషి రా వాజమ్మా" అంటూ యిటు తిరిగింది, ముసలమ్మ

"వెళ్లి పడుకుంటావా లేదా నువ్వు ?"

"నేను వెళ్ల నేం చేస్తా వేమిటి నువ్వు ?"

బోసినోరు తాటించుకుంటూ తల్లి యిలా యెదురుకునే టప్పటికి అగ్గయిపోయాడు రామబ్రహ్మం.

కాని ఆమె నింటోకి పంపెయ్యా లంటే యేమి చెయ్యాలో తోచలే దతనికి.

పోనీ అంటే యెదట పెళ్లాం.

ఇప్పు డూరుకుంటే తాను లోకు వయిపోతా డామెకి.

తన భర్త అప్రయోజకు డయినా సరిపెట్టుకుంటుంది, తన మాట వినకపోయినా సమాధానపడుతుంది; గాని, తనకి కాక, ఆమె యెవ రయినా, మరో స్త్రీకి లొంగిపోతే మాత్రం సహిం చలేదు, స్త్రీ.

భర్తది కాదు ఆలొంగుబాటు, తనది అనుకుంటుం దామె.

అది పురుషున కపాయకర మైన సన్నివేశం.

ఇది బాగా తెలుసు రామబ్రహ్మనికి.

"పెళ్లాం చేతిలో కీలుబొమ్మ అయిపోగూడదు నాయనోయ్" అన్ననోటితోనే "పెళ్లానికి లోకు వయిపోగూడదురోయ్" అని కూడా తల్లే నూరిపోసింది, మరి అతనికి.

కనక ?

తల్లినే మందలించా లని తేలింది.

ఆపని మాత్రం చెయ్యగలడా మరి, అతను ?

ముందు నుయ్యా, వెనక గొయ్యా అయిం దతనికి.

అవ్యక్తము— అభిమానం, అప్రయోజకత్వం— రోషం, అశక్తత— ఆగ్రహం—యిలాంటి ద్వంద్వాలు విరుచుకుపడ్డాయి, దాంతో.

నిప్పులు కక్కుతూ చూశాడు, మొదట.

వొణికిపోతూ పరవళ్లు తొక్కాడు, తరవాత.

"కొట్టుకుచావండీ మీరిద్దరూ" అంటూ వీధిలో కుడాయించాడు, నేలమీద జీరాడుతున్న వుత్తరీయం బుజంమీదికి తీసుకుంటూ, చివరికి.

కొయ్యయిపోయింది ముసలమ్మ.

భద్రమ్మ మాత్రం మహిషాసురమర్దని అయిపోయింది

"నాకూతురికి లేకుండా చేద్దా మని చూస్తున్నావు. నోటి దగ్గిర అన్నం పడగొట్టావు కొడుక్కి. నువ్వు మనిషివి కావు. పురుగులోడిపోతావు నువ్వు. ఇదంతా నీకూతురికి కట్టికుడుపుతుంది" అంటూ చేతులు చాపుకుంటూ ముసలమ్మమీద ధాంధూములు చేసి, గిరుక్కున మళ్లి తలుపులు బిడాయించుకుంది, పడమటింటోకి వెళ్లి.

౧౪

కూనిరాగం తీసుకుంటూ అప్పుడే వచ్చాడు రామబ్రహ్మం సినీమానుంచి.

భద్రమ్మ మేలుకునే వుందింకా.

అయితే, యేదో పోగొట్టుకున్న దానిలాగా, కట్టుళ్లలో వున్న మనిషిలాగా మంచాన పడి అటమటించిపోతోంది, అటూ యిటూ దొర్లుతూ.

మొగుడు లోపలికి రావడం చూసింది; కాని లేవలేదు.

పలకరించనూ లేదు.

అతనే పలకరించాడు "వొంటిగంట అయింది నిద్రపట్టలేదూ యింకా ?" అంటూ మీాద చెయ్యివేసి.

"అలా పడుకోండి" అంటూ గోడవైపు జరిగిం దామె, అడిగినదానికి బదులు చెప్పకుండా.

ఉనికిలోనే కాక ఆమె మాటలో కూడా దిగులూ, దిగులు కంటె విసుగూ, విసుగుకంటేనూ కూడా బాధా యెక్కువగా కనపడ్డా యతనికి.

నిర్విణ్ణు డయినాడు.

"మళ్లీ రగడ జరిగిందా ?" అనిన్నీ అనుకున్నాడు.

చూసిచూసి "అలా వున్నావేం ?" అనడిగాడు చివరికి, యెటూ పాలుపోక.

"ఉండవలసినట్టే వున్నాను"

"భోజనం——"

"చెయ్యనిచ్చే పట్టే పట్టిందా మీా మాతృదేవత ?"

"నువ్వు చేస్తే కొడుతుందా ?

"పెనిమిటీని పస్తుపెట్టి కడుపు విచ్చేలా తినేది కామోసు మీాఅమ్మ, మేము నేర్చుకోలే దలాంటి వింకా"

"పస్తు కర్మ మేమిా ? నేను హొటల్లో——"

"కట్టుకున్న పెళ్లాం యింటో మాడిపోతూ వుంటే హోటల్లో——"

"స్స"

"ఉన్నవూళ్లో——సొంత యింటో——సిద్ధాన్నం విడిచి హోటల్లో తినడం మావూళ్లో కూడా యెవరూ యెరగరు"

"...........”

"రాజమహేంద్రవరంలోనూ, మళ్లీ మీయింటోనూ మాత్రమే చెల్లిం దది"

"............"

"చిట్టితల్లి రాలేదు కనక సరిపోయింది, వచ్చేవుంటే అది కూడా కడుపు మాడ్చుకోవలసిందే కదా, మీఅమ్మ ధర్మమా అని ?"

"నేను వెళ్లాక మరే మయినా గందరగోళం——"

"మీ అమ్మ నోరూ వాయీ లేని దని కామోసు అక్కడికి"

"............"

"ఆవిడ కండలో కండ మీరు మీ కామె చేసిన వల్లా బాగానే వుంటాయి గానీ——"

"ఏం చేసిందీ ?"

"............"

"పోనీ, యేమందీ ?"

"............"

"చెప్పవూ ?"

ఇలా అడుగుతూ ఆమె గడ్డం పట్టుకున్నా డతను.

అప్పటికీ బదులుచెప్పలే దామె.

వెంటనే మంచంమీాద కూచుని ఆమె మీాదుగా వంగి ఆవ తలి వైపున చెయ్యి ఆనుకుని, మొగాన మొగం వుంచి "చెప్పవూ ? నాగుండె లెలా కొట్టుకుంటున్నాయో చూడూ" అంటూ ఆమె చెయ్యి తన గుండెలమీాదికి తీసుకుని నొక్కు కున్నాడు.

".....చెయ్యి వదలండీ"

"నన్నేడిపిస్తావా ?"

"ఏడ్చేదాకా మీాకేం ?"

"నీకు మాత్రం యేమి వచ్చిందీ ?"

"పుట్టిన వొక్కపిల్లా మోడయిపోయి, దుఃఖదేవతలాగ వుసూరుమంటూ కళ్ల యెదట మసులుతూ వుంటే కన్నతల్లి కడు పెంత తరుక్కుపోతుందో___"

"అదంతా నిజమే; కాని యివాళ కొత్త యేమి వచ్చిందీ?"

"ఇది పాతపడ్డం అంటూ వుందా ?"

"............"

"మనిషి జన్మ యెత్తినవాళ్లకి మరుపువచ్చే దేనా యిది ?"

"............"

"పురిటిలో చచ్చిపోతే వొక్కటే యేడు పయిపోయి వుండును. ఇప్పు డే డుగాని కాకుణమే క త్తికోత"

"............"

"నాకళ్లు దించుకుపోతే బాగుండిపోవును"

"చేసుకున్న దంతా___"

"ఒకళ్లు చేసిందా, స్వయంగా చేసిందా?"

"ఏమయినా వొకటేగా అనుభవానికి వచ్చినప్పుడు?

"అనుభవిస్తూనే వున్నాంగా నేనూ చిట్టితల్లీనీ?"

"............"

"ఆచీర కట్టుకుని నానగలూ తన నగలూ పెట్టుకుని అద్దం ఎదట నుంచుని సవరించుకుంటూ వుంటే చూడలేకపోయాను, చిట్టితల్లిని. గుక్కున నీళ్లు నిండిపోయాయి కళ్లల్లో"

ఈమాటతో అతని కళ్లూ చెమ్మగిల్లా యిప్పుడు.

"ఇక అక్కడ నుంచోలేకపోయాను. అమ్మా, 'వెడుతున్నానే' అంది, గుమ్మం దాకా సాగనంపడానికయినా కాళ్లాడలేదు. వెళ్లిరా అని మాట అయినా—"

"నా పనీ అలాగే అయిందక్కడ. బాటు పట్టుకువెళ్లానే గాని వొక్కమూటయినా బంతి తియ్యలేకపోయాను, సరిగా. బలమే లేకుండా పోయింది చేతిలో"

"............"

"మూడు పావులాలు చెల్లించి పీటమీద కూచున్నానే గాని వొక్క మెతుకయినా నోటికి పోలేదు, హోటల్లో"

"దీపాలుపెట్టాక తలనిండాపెట్టి, మెడనిండా వేసి కళ్లనిండా చూసుకుందామని బుట్టెడు మల్లెమొగ్గలు కొన్నాను. వీరభద్రపురంనుంచి పార్వతమ్మపిన్ని వచ్చి పిలిచిందంతలో. ఆదరాబాదరా చిన్నదండ గుచ్చి తలలో పెట్టుకుని చక్కాపోయింది, అమ్మ"

"............"

"మొగ్గ లన్నీ అలాగే వుండిపోయాయి"

"............"

"అది శుభకార్యం కోసం వెడుతూ వుంటే, తల్లి నయి వుండిన్నీ వెంట వెళ్లలేక యింటో పడి మగ్గిపోతున్నాను నేను. నిశ్చింతగా హొటల్లో భోజనం చేసి, దర్జాగా సినీమాకి వెళ్లి, కులాసాగా కూనిరాగం తీసుకుంటూ, కమ్మగా నిద్రపోడాని కింటికి వచ్చారు మీరు, నా బాధ మీకేం తెలుస్తుందీ?

"నే నెంత యేడుస్తున్నానో—"

"మీరా?"

"............."

"దుఃఖమా మీకు?"

"............"

"అమ్మమాట విని కన్నబిడ్డ బతుకు ధ్వంసం చేశారుమీరు. నాకడుపులో రాయి పడేశారు, అక్కని ఆనంద పెట్టడానికి. ఇదంతా నవ్వుతూ చేశారు మీరు, నేను మరిచా ననుకున్నారా?"

"..........."

"దుఃఖానికి బదులు శాంతీ, నిరాశకి బదులు వెలుగూ సంపాదించుకుందా మని చదువుకుంటూ వుంటే అమ్మాయి ప్రాణాలు కూడా తీద్దా మని కాకినాడనుంచి వుత్తరాలమీద వుత్తరాలు తెప్పిస్తోంది మీఅమ్మ, పోనీ అంటే, ఆవుత్తరాలు పట్టుకుని వూరేగుతున్నారు మీరు, నేను చూడ్డం లేదా?"

"ఊరేగుతున్నా నంటే—"

"ఇదంతా యేడుస్తూ చేసే పనా, నవ్వుతూ చేసే పనా?"

"అమ్మాయిమీద నా కెంత ప్రేమ—"

"ఏమిటీ?" అంటూ చరుున సగం లేచింది భద్రమ్మ, గోడ వైపున వున్న మొగం యిటు తిప్పుకుంటూ.

చుట్టచుట్టుకుని పడుకుని వున్న నల్లతాచు, మనిషి అలుకుడు విని బుస్సు మంటూ పడగ విప్పి తల యెత్తిన ట్టుంది, ఆమె వాలకం.

"పోనీ నీకే వుంది ప్రేమ, సరే. మరి ప్రయోజనం?"

"హయ్యో, దేవుడ! లక్షమంది ట్లన్నారు మీ రిప్పటికి చదువుకుంటే ప్రయోజనం యేమి టని, యిదెక్కడి ధోరణండీ?"

"లోకమందరికి జడిసి—"

"పాడులోకం అమ్మాయిని ఆడిపోసుకోడం తప్ప మరి పని లేదూ దానికి?"

"............"

"ఎంతోమంది అధీనం తప్పిన తమ కూతుళ్లకు మళ్లీ పెళ్లిళ్లు చేసి—"

"నిజమే, చేస్తున్నారు"

"వారి నేం చెయ్యగలుగుతోందీ ఆలోకం?"

"............"

"మీకు మాత్రం యెందుకూ వారికి లేని భయం?"

"కొంప మునిగిపోదూ?"

"ఇది మునిగిపోడం కాదుటండీ?"

"............"

"పోనీ, మీ రేమీ చెయ్యనక్కర లేదు. దానిమానాన అది వెళ్లి పెళ్లి చేసుకుంటుంది, వొప్పుకోండి"

"వొప్పుకోమంటే—"

"దాన్ని మీ యింటికి తీసుకురా నక్కరలే దిక. ఒక దమ్మిడీ అయినా పెట్టనక్కర లేదు. దానికేసి చూడనైనా చూడనక్కర లేదు, సరా ?"

"............"

"తన యిష్టంవచ్చిన పిల్లాణ్ణి పెళ్లి చేసుకుంటుంది. కలో గంజో తాగుతూ తన బతు కది బతుకుతుంది, ఏం ?"

"అన్నీ హిరణ్యాక్షవరాలే నీవి"

"మరి, మీ అమ్మవి ?"

"............"

"ఇలా చూడండీ మంచి వయసు వచ్చింది. చదువున్నూ వంటబట్టింది. అందచందాలు తెలిశాయి. తోటి పిల్లల సుఖమూ ఆనందమూ చూసి తన కవి లేకపోయాయే అని కుమిలిపోతోంది, దాంతో. అలాంటి బిడ్డని "ఇంకా కుమిలిపో. ఏడ్చుకుంటూ మూలపడి వుండు" అనడానికి నోరెలా వస్తుం దండీ మీకు ?"

"............"

"పుట్టగతులు చూసుకోవద్దూ ?"

"............"

"ఏం, బదులు చెప్ప డాని కయినా తగనూ నేనూ ?"

"............"

"అవును, ఆఅమ్మ కొడుకులు కారూ ?"

"............"

"ఆఅక్క తమ్ములున్నా కారూ ?"

అప్పటికీ మాట రాలే దతనికి

ఇక్కడ యిదిలా వుండగా దూరాన బాండువాద్యం.

ఆగిఆగి మధ్యమధ్య కమ్మని సన్నాయిపాట.

చూసి చూసి "మాట్లాడ రేమండీ ?" అంటూ రెక్క పట్టుకుని కుదుపుతూ అడిగిం దామె, అతణ్ణి.

"అమ్మాయిని చూడాలేను, లోకనింద సహించాలేను."

"అది యింటో వుంటే చూడకతప్పుతుందా ?"

"............"

"ఏక్షణాని కాక్షణం గుడ్లు పేలిపోవూ ?"

"ఇప్పుడు గుండెలు బద్దలాసిపోడం లేదనా నీవూహ ?"

"నిజంగా ?"

"వొట్టు" అందా మనుకున్నాడు మొదట; కాని "ఛా" అనుకున్నా డంతలో.

"ఏడుస్తూ కూచుంటోం దది మీాబంతిని, తెలుసా?"

"............"

"కమ్మగా ఎలా భోజనం చెయ్యగలుగుతున్నా రండీ మీారు ?"

"............"

"మనమడు చచ్చినందు క్కాదు, అమ్మాయి బతికివున్నందు కేడుస్తోంది మా అమ్మ, ఇదయినా తెలుసా మీాకు ?"

"అంతమాటే ?"

"కాక ?"

"ఈకాలపు వేషాలు చూడలేక——"

"మరి నేను చూడగలనా ఆకాలపు వేషాలు ?"

"............"

"పయి సంబంధం అయి వుంటే అమ్మాయిమీద యింత పగపట్టునా మీఅమ్మ ?"

"నిజమేనా ?" అనిపించిం దతనికి.

"అవు" నన్న ట్టతని తల కంపించింది, అప్రయత్నంగా.

అది గుర్తించి యెగిసిపడి లేచి కూమని అందుకుంది భద్రమ్మ.

"నామాట వినండి. ఎప్పటి లాగే అది యింటో తిరుగుతూ వుంటే మనకీ యాతన తప్పదు. అలా కాక, మనకి కనపడక పోయినా, మళ్లీ పెళ్లిచేసుకుని యెక్కడో వొకచోట అది సుఖపడుతోం దంటే మనకదొక నిబ్బరమూ అదొక ఆనందమూను"

"............"

"అవునా కాదా ?"

"నిజమే——"

"అవునా కాదా ? అది చెప్పండి"

"అవును కానీ——"

"ఇక కానీ యెందుకూ మళ్లీ ?"

"అమ్మాయిని విడిచి వుండగలమా మనం ?"

"అది యిక్కడ యేడుస్తూ వుంటే నిశ్చింతగా వుండగలం. అది మగ్గిపోతూ వుంటే దర్జాగానూ వుండగలం"

"ఇప్పు డీ ధోరణి యేమిటే నీకు, కొత్తగా ?"

"సింగారించుకుని యెదట నుంచుంటే కళ్లు జిగాలుమని పోయాయండీ నాకు"

"............"

"అచ్చంగా పెళ్లికూతు రయిపోయిం దండీ, చిట్టితల్లి"

"...నీమాటలు బాగా వినపడ్డం లేదు, ఆబాజా లేమిటో వెళ్లి పోనియ్యి"

భద్రమ్మ మనస్సు గుబగుబలాడిపోయింది.

మొగం విరిసింది.

కళ్లు ఆనందోత్ఫుల్లా లయిపోయాయి.

౧౫

"ఏదో వుత్సవం మనవీధికే మళ్లిన ట్టుంది చూద్దామా ?" అన డిగా డతను, ఆమె చెవి దగ్గిర నోరుపెట్టి.

జవాబు కోసం చూడకుండా, పాదిని పట్టుకుని ఆమెని కిందికి దింపాడు కూడా.

వొక్క అడుగున్నా వేశారు, ముందు కలాగే వుండి, యిద్దరూ.

సరిగా యీసమయాన గది తలుపులు జవజవలాడిపోయాయి.

"అబ్బాయోయ్ ! నాయనోయ్ ! కొంప మునిగిపోయింది రోయ్ ! సుందరమ్మ గొంతుక్కోసేసిందిరోయ్ !" అంటూ బొబ్బలున్నా వినవచ్చాయి.

కంగారుపడుతూ తలుపు తీశాడు రామబ్రహ్మం.

చూడగా "లబోలబో" మని మొత్తుకుంటూ వెంకుసోదెమ్మ.

"ఏమిటమ్మా ?"

"ఇంకా యేమి టమ్మా అంఛా వేమిషి రా వాజమ్మా? రారా కిందికి రారా, అప్రయోజకుడా !"

క్రొయ్యాయిపోయా డతను.

తల్లి లాక్కుపోగా కిందికిన్నీ వెళ్లి పోయా డాస్థితిలోనే.

రెండోవైపు తలుపులు తెరిచి బాల్కనీలోకి పుడాయించింది భద్రమ్మ, పొంగిపోతూ, పుత్రరక్షణంలో.

అంతలో నాలుక కరుచుకుంటూ వెనక్కి వచ్చి మల్లె మొగ్గల బుట్ట పుచ్చుకుని మళ్లీ వెళ్లిపోయింది, బాల్కనీలోకి.

రామబ్రహ్మం కిందికి వెళ్లి చూడగా, స్త్రీలూ పురుషులూ కలిసి వీధినిండా పెళ్లివారు.

గుమ్మాని కెదురుగా — బాల్కనీకిన్నీ కిందుగా చక్కని మోటారు.

వెనక సీటులో పెళ్లికూతురూ పెళ్లికొడుకూ, ముందు సీటులో డ్రయివరు పక్కన వృద్ధదంపతులూను.

మనసు బిగపట్టుకుని పరకాయించగా, పెళ్లికూతురు సుందరమ్మా, పెళ్లికొడుకు ఆమె ట్యూటరు కృష్ణశాస్త్రిని.

వృద్ధదంపతులున్నూ మెవరో కారు, భద్రమ్మ తల్లీ తండ్రీనీ.

నిలువునా నీరయిపోయాడు రామబ్రహ్మం.

తిడుతూ కృష్ణశాస్త్రిమీది కురకబోయింది ముసలమ్మ; కాని యిలాంటిది జరగవచ్చు నని సైనికుల్లాగ బాణాకర్రలతో పక్కని వరాసగా నుంచుని వున్న కాలేజీ విద్యార్థులు, తీసుకుపోయి ఆమెను హాల్లో కూలవేశారు.

అది చూసిన్నీ కదల్లేకపోయాడు రామబ్రహ్మం.

ఒక్క క్షణం వాద్యాలు ఆగిపోయాయి.

వెనక మోటారులోంచి నలుగురు యువతులు దిగివచ్చి వధూ వరులకు కర్పూరహారతి యిచ్చి పక్కల కోసరిల్లారు, ఆసమయాన.

నునుసిగ్గుతోనూ, మొలకనవ్వులతోనూ పైకి చూస్తూ పెళ్లికూతురూ పెళ్లికొడుకూ చేతులు జోడించుకున్నా రప్పుడు.

దేవతలు పుష్పవర్షం కురుస్తున్నట్లు, పైనుంచి, మోటారు నిండా అరవిచ్చిన మల్లెపూలు పడ్డాయి, వెంటనే.

(1935 జనవరి ప్రబుద్ధాంధ్ర నుంచి సవరణలతో)